



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :113 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 26 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :113 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 26 DECEMBER 2024 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## తల్లితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ జగన్





- నాలుగు రోజుల కడప జిల్లా పర్యటనలో వైఎస్ జగన్
- పులివెందుల సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు
- తల్లి విజయమ్మతో కలిసి పాల్గొన్న మాజీ సీఎం

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నాలుగు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా ఇవాళ పులి వెందుల సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తన తల్లి వైఎస్ విజయమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన తల్లి చేయి పట్టుకుని కేక్ కట్ చేయించారు. కుమారుడిని దగ్గరకు తీసుకుని తల్లి విజ యమ్మ ఆప్యాయంగా

వివరాలు 2లో..

## సంక్రాంతి తర్వాత ప్రత్యక్షంగా ప్రజల్లోకి వెళ్తా

- అన్ని జిల్లాల్లో పర్యటిస్తానన్న జగన్
- 2027లో జమిలీ ఎన్నికలు వస్తాయని అంటున్నారని వ్యాఖ్య
- చంద్రబాబులో భయం పెరిగిపోతోందని ఎద్దేవా



**పెన్ పవర్ డెస్క్:** ప్రజల కోసం ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని వైసీపీ శ్రేణులకు ఆ పార్టీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత తాను ప్రత్యక్షంగా ప్రజల్లోకి వెళుతున్నానని... అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని చెప్పారు. మనం ఇంత త్వరగా ప్రజల్లోకి వెళ్లాల్సి వస్తుందని తాను అనుకోలేదని తెలిపారు. చంద్రబాబు పాలన బాదుడే బాదుడులా ఉందని... సూపర్ సిక్స్ లేదు,

వివరాలు 2లో..

## 'పల్లె పండుగ'లో మన్యం గ్రామాలకు రోడ్లు.. డిప్యూటీ సీఎంవో ట్వీట్



**పెన్ పవర్ డెస్క్:** పల్లె పండుగ పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఊరూవాడా సీసీ రోడ్లు, తారు రోడ్లు, కాలువల నిర్మాణం చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో చేపట్టిన రోడ్ల నిర్మాణం ఫొటోలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆఫీస్ ఎక్స్ లో పోస్ట్ చేసింది. వైసీపీ పాలనలో అధ్వాన్నంగా తయారైన రోడ్ల వల్ల

వివరాలు 2లో..

# కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ



- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే నేతల సమావేశం
- కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ
- సదా అటల్ వద్ద పూల మాల వేసి నివాళు లర్పించిన చంద్రబాబు



**పెన్ పవర్ డెస్క్:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని పలు రైల్వే ప్రాజెక్టులపై అశ్వినీ వైష్ణవ్‌తో చర్చించినట్లు సమాచారం. అలాగే అమిత్ షా, జేపీ నడ్డాతో రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించినట్లు తెలుస్తోంది. అంతకుముందు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని ఆయన సమాధి సదా అటల్ వద్ద పూల మాల వేసి చంద్రబాబు నివాళులర్పించారు.

### ప్రధాని మోదీతో దాదాపు గంటపాటు చంద్రబాబు భేటీ

- బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి
- రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారి మధ్య చర్చ
- ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనుల వివరించిన ఏపీ సీఎం

## తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా మీరు కూడా అనుమతి ఇవ్వకండి..

### సీఎం చంద్రబాబుకు సీపీఐ రామకృష్ణ లేఖ

- ఏపీలో సినిమా టికెట్ ధరలు పెంపునకు, ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వొద్దన్న రామకృష్ణ
- ఈ మేరకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని చంద్రబాబుకు లేఖ
- సంధ్య థియేటర్ ఘటనతో తెలంగాణ సర్కార్ మేల్కొందని వ్యాఖ్య
- బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వబోమన్న రేవంత్ నిర్ణయం అభినందనీయమన్న సీపీఐ నేత

వివరాలు 2లో..



## శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్లు ఇస్తున్నాం



- సంధ్య థియేటర్ ఘటనలో గాయపడ్డ శ్రీతేజ్ ను పరామర్శించిన అల్లు అరవింద్, దిల్ రాజు, సుకుమార్
- శ్రీతేజ్ కోలుకుంటున్నాడన్న అల్లు అరవింద్
- రూ. 2 కోట్ల చెక్కులను దిల్ రాజుకు అందించిన అల్లు అరవింద్

**పెన్ పవర్ డెస్క్:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందిన సంగతి తెలిసిందే. తీవ్రంగా గాయపడిన ఆమె కుమారుడు శ్రీతేజ్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో

వివరాలు 2లో..

## వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సీఐ, ఆర్ఐల అంతు చూస్తాం

- ఇటీవల కాకాణి అనుచరుడిపై కేసు నమోదు
- ఒక మహిళను లైంగికంగా వేధించారని కేసు
- అధికారులు ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న కాకాణి

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంతు చూస్తామంటూ పోలీసు, రెవెన్యూ అధికారులకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ సీనియస్ వార్నింగ్ ఇచ్చారు. తన ముఖ్య అనుచరుడిపై కేసు నమోదైన నేపథ్యంలో ఆయన ఈ వార్నింగ్ ఇచ్చారు. కాకాణి వ్యాఖ్యలపై ప్రభుత్వ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వివరల్లోకి




వివరాలు 2లో..

## త్రిపురకు రూ. 200 కోట్ల బకాయి పడిన బంగ్లాదేశ్.. విద్యుత్తు సరఫరా నిలిచిపోనుందా?

- విద్యుత్తు సరఫరా కోసం త్రిపుర, బంగ్లాదేశ్ ప్రభుత్వం మధ్య ఒప్పందం
- రోజూ 60-70 మెగావాట్ల విద్యుత్తును సరఫరా చేస్తున్న త్రిపుర
- ఇప్పటికే పేరుకుపోయిన రూ. 200 కోట్ల బకాయిలు
- సరఫరాను ఆపేయడంపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న త్రిపుర సీఎం మాణిక్ సాహా

**పెన్ పవర్ డెస్క్:** బంగ్లాదేశ్‌లో ఇటీవల చోటుచేసుకున్న అల్లర్లు, అక్కడి హిందూ సమాజంపై అల్లరిమూకల దాడి తదనంతర పరిణామాలతో భారత్-బం గ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అల్లర్ల నేపథ్యంలో భారత్‌కు వచ్చి తలదా చుకున్న ఆ దేశ మాజీ

వివరాలు 2లో..



## మా హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తొలగించొద్దు



- ఫైబర్ నెట్ నుంచి 410 మంది ఉద్యోగులను తొలగిస్తున్నారని అంబటి మండిపాటు
- తమ హయాంలో 30 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్న అంబటి
- కూటమి ప్రభుత్వంలో ఆదాయం పడిపోయిందని విమర్శ

వివరాలు 2లో..

## ఫైబర్ నెట్ నుంచి 410 మంది వైసీపీ నేతల సహాయకులు, డ్రైవర్ల తొలగింపు!

- నోటీసులు పంపిన ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి
- వైసీపీ నేతలు తమ ఇళ్లలో వారిని పనివారుగా ఉపయోగించుకున్నారని ఆరోపణ
- ఫైబర్‌నెట్‌ను ప్రక్షాళన చేస్తున్నట్టు వెల్లడి
- సంస్థ నుంచి చెల్లించిన రూ. 1.5 కోట్లు వెనక్కి ఇవ్వాలని ఆర్జీవీకి నోటీసులు పంపినట్టు చెప్పిన జీవీరెడ్డి



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫైబర్ నెట్‌లో నియమిం చుకున్న 410 మందిని తొలగిస్తున్న ట్టు ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. వీరిలో చాలా మందికి సరైన అర్హతలు కూడా లేవని పేర్కొన్నారు. వీరిని తొలగించడం

వివరాలు 2లో..

## నేడు సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

- ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు సీఎంతో సమావేశం
- సీఎంతో భేటీపై హీరోలు, దర్శకనిర్మాతలకు దిల్ రాజు సమాచారం
- తాజా పరిణామాలు, చిత్ర పరిశ్రమ అభివృద్ధిపై భేటీలో చర్చ

**పెన్ పవర్ డెస్క్:** గురువారం ఉదయం 10 గంటలకు టాలీ వుడ్ ప్రముఖులు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డితో సమావే శం కానున్నారు. టాలీవుడ్ డైరెక్టర్లు, నిర్మాత లు అందరం కలిసి రేపు ముఖ్యమం త్రిని కలుస్తామని దిల్ రాజు వెల్లడించారు. సీఎంతో భేటీపై హీరోలు, దర్శకనిర్మాతలకు దిల్ రాజు సమాచారం ఇస్తున్నారు. కాగా, ఈ సమావేశంలో

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# సంభల్ రహస్యాలు......

సంబల్‌లో వరుసగా పురాతన కట్టడాలు బయటపడుతున్నాయి. ఇటీవల, సంభల్ మసీదు వివాదంలో చెలరేగిన అల్లర్ల తర్వాత సంభల్ చర్చనీయాంశమయ్యింది. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో సంభల్ సంచలనాలకు వేదికయ్యింది. నగరవ్యాప్తంగా జరుగుతున్న పలు తనిఖీల్లో పాత కాలంనాటి విశేషాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. మొన్న శివాలయం.. ఇవాళ 1857 సిపాయిల తిరుగుబాటులో వాడుకున్న సొరంగ బావి.. ఇలా ఇంకెన్ని రహస్యాలను సంభల్ దాచుకుందో అనే ఆసక్తి పెరిగింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని సంభల్ సంచలనాలకు వేదికయ్యింది. ఇటీవల, సంభల్ మసీదు వివాదంతో మొదలైన అలజడితో ఆ ప్రాంతంలో పురాతన కట్టడాల వ్యవహారం ఆసక్తిని రేపింది. గత కొన్ని రోజులుగా అధికారులు చేస్తున్న వేర్వేరు తనీఖీల్లో పాత కాలం నాటి దేవాలయాలు, బావులు బయటపడుతున్నాయి. మైనారిటీ వర్గాలు నివశిస్తున్న ప్రాంతంలోనే ఈ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సంభల్ భూమిని తవ్వుతుంటే.. మట్టిలో విగ్రహాలు, శివలింగాలు, బావులు, సొరంగాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పుడిదే అంశం దేశవ్యాప్తంగా అతిపెద్ద చర్చకు దారితీసింది. ఇటీవల, ఓ పురాతన ఆలయం బయటపడింది. ఆలయంలో హనుమాన్ విగ్రహం కనిపించింది. ఆ విగ్రహం కిందనే శివలింగం బయటపడింది. ఎదురుగా నందివిగ్రహాలు కూడా ఉన్నాయి. డిసెంబర్ 14న ఆలయం వెలుగులోకి రాగానే మరుసటి రోజునుంచి పురాతన శివాలయాన్ని దర్శించడానికి భక్తులు పోటెత్తారు. ఈ ఆలయాన్ని పునరుజ్జీవనం చేసి.. పూజలు, హోమాలు నిర్వహించారు. దీని తర్వాత, మరో చోట ఆరవై ఏళ్లకు ముందు నాటి సొరంగం మార్గం? ఓ మెట్ల బావి కూడా కనిపించాయి. ఈ పరిణామాల మధ్య, మరోసారి సంభల్‌లో హిందూ సాంస్కృతి ఆనవాళ్లపై చర్చ రాజుకుంది. వెలుగు చూసిన ఓ సొరంగ మార్గం? బ్రిటీష్ రాజ్‌కి వ్యతిరేకంగా 1857 తిరుగుబాటు సమయంలో ఉద్యమ కారులు తప్పించుకోడానికి వాడిన సొరంగంగా భావిస్తున్నారు. అలాగే, 150 సంవత్సరాల నాటిదని నమ్ముతున్న ఒక మెట్ల బావి కూడా ఇదే ప్రాంతంలో కనపించింది. సంభాల్‌లోని చందౌసిలోని లక్ష్మణ్ గంజ్ ప్రాంతంలో ఆక్రమణలపై చేస్తున్న డ్రైవ్‌లో ఇవి కనిపించాయి. అయితే, అక్కడ కనపించిన మెట్ల బావి పేరు రాణీకి బావ్డీగా చెబుతున్నారు. ఇది, బాంకే బిహారీ ఆలయానికి సమీపంలో ఉంది. శిథిలావస్థకు చేరుకున్న ఈ నిర్మాణం.. ఈ ప్రాంతంలోని చారిత్రక ప్రదేశాలను వెలికితీసే ప్రయత్నంలో భాగంగానే కనిపెట్టినట్లు తెలుస్తోంది. పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న తాజా సర్చ్ ఆపరేషన్లలో.. ఈ ప్రాంతంలోని భద్రక్ ఆశ్రమం, స్వర్గదీప్, చక్రపాణి పేర్లతో ఉన్న ఐదు పుణ్యక్షేత్రాలు, 19 పాత బావులను కూడా పరిశీలించినట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పటి వరకూ కొనుగొన్న ఆలయాలు, మెట్లబావి, సొరంగ మార్గాలు ప్లాన్డ్‌గా కనుక్కున్నవి కాదనీ.. ఆక్రమణలపై జరుగుతున్న డ్రైవ్‌లో భాగంగానే కనిపించాయని అధికారులు చెబుతున్నారు. అయితే, ఈ ఆలయం వివాదాస్పద షాహీ జామా మసీదు నుంచి సుమారుగా వంద మీటర్ల దూరంలో ఉంది. నవంబర్ 24న కోర్టు ఆదేశాలతో మసీదు సర్వేకి వెళ్లిన సమయంలో అల్లర్లు మొదలయ్యాయి. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు మరణించారు. దీంతో సంభల్ దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఈ పరిణామం తర్వాత నుంచి ఆ ప్రాంతంలో ఆక్రమణలపై యోగి సర్కార్ ఉక్కుపాదం మోపింది. ఈ సందర్భంగానే పురాతన కట్టడాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ ఒక చిన్న పట్టణం. అయితే, ఈ ప్రాంతం చారిత్రకంగానూ ప్రఖ్యాతి చెందిన నగరం. ఆధ్యాత్మిక, పురాతన విశ్వాసాలతో నిండిన నగరం. ఇక్కడ మత విశ్వాసాలు కూడా అధికంగా కనిపిస్తాయి. మసీదులు, దేవాలయాలు ఎక్కువగా ఉంటాయి. వీటిలో ఇప్పటికీ కొన్ని స్మారక కట్టడాలు వందల సంవత్సరాల పాతవి, శతాబ్దాలుగా అవి అలాగే ఉండిపోయాయి. నారాయణుడు 24వ అవతారమైన కల్కి సంభాల్ లో అవతరిస్తారని శ్రీమద్ భగవత పురాణంలోని 12వ ఖండంలోని రెండవ అధ్యాయంలో ఉందని వేదపండితులు చెబుతుంటారు. కలియుగంలో దుష్టుల నాశనానికి ఈ అవతారం ఉండబోతోందని అందులో రాసినట్లు చెబుతారు. సంభాల్‌లో 68 తీర్థయాత్రలు, 19 బావులు, 36 పురాలు, 52 సత్రాలు ఉండేవని అంటారు. అయితే, అలాంటి ఆనవాళ్లు సంభాల్ నగరంలో ఇప్పటికీ ఉన్నాయి. మరోవైపు, సంభాల్‌లో నిర్మించిన మొట్టమొదటి బాబ్రీ మసీదు.. ఈ చిన్న నగరంలో మొఘులుల శాశ్వత ప్రభావం ఎలా ఉందో చెప్పడానికి నిజమైన నిదర్శనంగా ఉంది. బాబ్రీ మసీదు అని కూడా పిలుచుకునే.. జామా మసీదు సంభాల్‌లోని పురాతన స్మారక కట్టడాలలో ఒకటి. ప్రస్తుతం ఇది వారసత్వ ప్రదేశం. ఈ మసీదు 1528లో బాబర్ చక్రవర్తి ఆదేశాల మేరకు నిర్మించబడింది. అయితే, చరిత్ర మొత్తం తవ్వి చూస్తే? ఈ నగరంలో మొఘులులకు ముందున్న సంస్కృతి చాలా బయటపడుతుందని అనడంలో సందేహం లేదు. మతపరమైన స్వభావాన్ని వివాదాస్పదం చేసే కేసుల్లో మతపరమైన నిర్మాణాలు లేదా సర్వేలకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దని దేశంలోని దిగువ కోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రార్ధనా స్థలాల చట్టం 1991కు ఉన్న రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఈ విచారణ పూర్తయ్యేవరకు మతపరమైన నిర్మాణాలు, స్వభావానికి సంబంధించి కొత్త వాజ్యాలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు దిగువ కోర్టులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దిగువ కోర్టులు ఇష్టారాజ్యంగా ఆదేశాలు జారీ చేయవద్దని కోరింది. అసలు, సంభాల్ నుండి వారణాసి వరకు విస్తరించిన ఈ ఆలయాల పునఃస్థాపన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యానాథ్ చేపట్టిన భారీ ఆపరేషన్ అనే అభిప్రాయం కూడా లేకపోలేదు. ఇటీవల, సీఎం యోగీ మాటలు వింటే.. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పురాతన ఆలయాలను తిరిగి మనుగడలోకి తెస్తామని అన్నారు. ఇందులో భాగంగానే, ప్రస్తుతం, యూపీలోని చరిత్ర తవ్వి తీసే పనిలో పడినట్లు స్పష్టం అవుతుంది. డిసెంబర్ 23న కొత్తగా వెలికి తీసిన ఆలయ గోడలపై భక్తులు 'ఓం నమః శివాయ', 'హర్ హర మహాదేవ' నినాదాలను రాశారు. ఆలయ ప్రాంగణం అంతా శుద్ధి చేశారు. మరోవైపు, భద్రతను పెంచుతూ.. అధికారులు అఅుఎ కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే, భక్తులంతా ఆలయంలో పూజలు మొదలుపెట్టారు. ఇలా, సంభల్‌కు ఉన్న గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక చరిత్రను వెలికితీస్తున్న తరుణంలో.. రాబోయే రోజుల్లో అక్కడ మతపరమైన అశాంతికి కారణమవుతుందేమో అనే ఆందోళన కూడా లేకపోలేదు

# త్రిపురకు రూ. 200 కోట్ల బకాయి పడిన బంగ్లాదేశ్.. విద్యుత్తు సరఫరా నిలిచిపోనుందా?

- మొదటి పేజీ తరువాయి
ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని భారత ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ అభ్యర్థించింది. ఈ నేపథ్యంలో తాజాగా త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ఓ కీలక విషయాన్ని వెల్లడించారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం తమకు రూ. 200 కోట్ల విద్యుత్తు బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పొరుగు దేశానికి విద్యుత్తు సరఫరాను నిలిపివేయడంపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు.
బంగ్లాదేశ్‌కు 60-70 మెగావాట్ల విద్యుత్తును సరఫరా చేసేందుకు త్రిపుర స్టేట్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ లిమిటెడ్, బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అగ్రిమెంట్‌లో భాగంగా బంగ్లాదేశ్‌కు త్రిపుర విద్యుత్తును సరఫరా చేస్తోంది. అయితే, ఆ మేరకు డబ్బులు చెల్లించకపోవడంతో బకాయిలు కొండలా పేరుకుపోతున్నాయి. దీనికితోడు ఈ బకాయిలకు ప్రతిరోజు మరింత మొత్తం వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా మాణిక్ సాహా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ త్వరలోనే బకాయి సొమ్ము చెల్లిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్తు సరఫరా కొనసాగించాలంటే డబ్బులు చెల్లించకతప్పదని పేర్కొన్నారు.

## వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సీఐ, ఆర్ఐల అంతు చూస్తాం

- మొదటి పేజీ తరువాయి
వెళితే... కాకాణి అనుచరుడు వెంకటశేషయ్యపై ఇటీవల కేసు నమోదయింది. లైన్ మెన్ అయిన తన భర్త చనిపోతే తనకు ఉద్యోగం ఇప్పిస్తానంటూ చాలా కాలంగా తనను లైంగికంగా వేధింపులకు గురి చేశాడని వెంకటశేషయ్యపై బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఉద్యోగం వచ్చిన తర్వాత కూడా లైంగిక వేధింపులను కొనసాగించాడని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. దీంతో, పోలీసులు వెంకటశేషయ్యపై కేసు నమోదు చేశారు. కోర్టు ఆదేశాలతో ఆమెను రిమాండ్ కు కూడా తరలించారు. ఈ నేపథ్యంలో పోలీసు, రెవెన్యూ సిబ్బందిపై కాకాణి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారులు ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సీఐ సుబ్బారావు, ఆర్ఐ రవిలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇద్దరూ శాశ్వతంగా విధులు నిర్వహించకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాకాణి వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రధాని మోదీతో దాదాపు గంటపాటు చంద్రబాబు భేటీ

ప్రధాని నరేంద్రమోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాబోయే కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. ప్రధానితో చంద్రబాబు దాదాపు గంటపాటు భేటీ అయ్యారు. ప్రధానితో భేటీ సందర్భంగా గత ఆరు నెలల్లో ఏపీలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పోలవరం ప్రాజెక్టు పురోగతి పనులను వివరించారని తెలుస్తోంది. ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ కానున్నారు.

## నేడు సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

- మొదటి పేజీ తరువాయి
తాజా పరిణామాలు, చిత్ర పరిశ్రమ అభివృద్ధిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు అల్లు అరవింద్, మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు వెళ్లి కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్‌ను దిల్ రాజు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇక అల్లు అర్జున్, సుకుమార్, మైత్రీ మూవీ మేకర్స్ కలిసి రేవతి కుటుంబానికి రూ. 2కోట్ల సాయం ప్రకటించిన విషయం తెలిసిందే.

## తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా మీరు కూడా అనుమతి ఇవ్వకండి..

**పెన్ పవర్ డెస్క్:** సీఎం చంద్రబాబు నాయుడుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ రాశారు. ఎట్టిపరిస్థితుల్లో పెద్ద హీరోల సినిమాలకు టికెట్ల రేట్లు పెంచడం కానీ, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడం కానీ చేయొద్దని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా టికెట్ల రేట్ల పెంపునకు, బెనిఫిట్ షోలకు పర్మిషన్ ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేయాలని చంద్రబాబును ఆయన కోరారు.
సంధ్య థియేటర్ ఘటనతో తెలంగాణ సర్కార్ మేల్కొందని రామకృష్ణ అన్నారు. ఆ రాష్ట్రంలో ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వబోమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరహానే ఏపీలో కూడా స్పెషల్ షోలు, టికెట్ రేట్ల పెంపును అనుమతించేది లేదని కూటమి ప్రభుత్వం ప్రకటించాలని రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.
బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వాలు అనుమతి ఇస్తుండటంతో నిర్మాణ సంస్థలు పెద్ద హీరోల సినిమాలను భారీ బడ్జెట్లతో తెరకెక్కించి ఆ తర్వాత ప్రేక్షకుల జేబులను గుల్ల చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. సినిమా వాళ్ల ఒత్తిడికి తలొగ్గి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా టికెట్ రేట్ల పెంపునకు, స్పెషల్ షోలకు పర్మిషన్లు ఇవ్వడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని రామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు.

## 'పల్లె పండుగ'లో మన్యం గ్రామాలకు రోడ్లు.. డిప్యూటీ సీఎంవో ట్వీట్

- మొదటి పేజీ తరువాయి
ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వం తీరుస్తోందని పేర్కొంది. మన్యం గ్రామాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి రోడ్లు నిర్మిస్తున్నామని వివరించింది. అరకు లోయ నియోజకవర్గంలోని హుకుంపేట మండలంలో గూడ రోడ్డు నుంచి మర్రిపుట్టు మీదుగా సంతబయలు వరకు 2 కి.మీ మేర తారు రోడ్డు నిర్మించినట్లు అధికారులు తెలిపారు.

## శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్లు ఇస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి
బాధిత కుటుంబానికి 'పుష్ప-2' టీమ్ భారీగా పరిహారాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చింది. శ్రీతేజ్ ను చూసేందుకు అల్లు అరవింద్, దిల్ రాజు, సుకుమార్ కిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. శ్రీతేజ్ ను, ఆయన తండ్రిని పరామర్శించారు. అనంతరం అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడుతూ... శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్ల పరిహారం ఇస్తున్నట్టు ప్రకటించారు. అల్లు అర్జున్ తరపున రూ. కోటి, 'పుష్ప-2' నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ. 50 లక్షలు ఇచ్చారని తెలిపారు. శ్రీతేజ్ ఇప్పుడు కోలుకుంటున్నాడని... ఆయనకు వెంటిలేటర్ తీసేశారని వెల్లడించారు. రూ. 2 కోట్లకు చెందిన చెక్కులను దిల్ రాజుకు అందజేశారు.

## సంక్రాంతి తర్వాత ప్రత్యక్షంగా ప్రజల్లోకి వెళ్తా

- మొదటి పేజీ తరువాయి
సూపర్ సెవెన్ లేదని... అందుకే మనం పోరుబాట పట్టాల్సి వస్తోందని చెప్పారు. ఇప్పటికే రైతుల కోసం ధర్నా చేశామని... ఈ నెల 27న కరెంట్ బిల్లులపై మరోసారి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు.
2027లో జమిలి ఎన్నికలు అంటున్నారని... దీంతో నెలలు గడిచే కొద్దీ చంద్రబాబులో భయం పెరిగిపోతోందని జగన్ అన్నారు. మనం మాత్రం రెట్టించిన ఉత్సాహంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు.
దేశ చరిత్రలో ఎవరూ చేయని మంచి పనులను మన ప్రభుత్వ హయాంలో చేశామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని చెప్పారు.

## తల్లితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ జగన్

- మొదటి పేజీ తరువాయి
ముద్దు పెట్టారు. అంతకుముందు క్రిస్మస్ వేడుకల కోసం చర్చికి చేరుకున్న జగన్‌కు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇక ఇడుపులపాయ ప్రేయర్ హాల్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్, విజయమ్మతో పాటు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. గురు, శుక్రవారం కూడా మాజీ సీఎం కడప జిల్లాలో పర్యటించనున్నారు. కాగా, క్రిస్మస్ వేడుకల సందర్భంగా కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను జగన్ ఆవిష్కరించారు.

## ఫైబర్ నెట్ నుంచి 410 మంది వైసీపీ నేతల సహాయకులు, డ్రైవర్ల తొలగింపు!

- మొదటి పేజీ తరువాయి
వెనక ఎలాంటి ప్రతీకారం లేదని, కాబట్టి ఎలాంటి అపోహలు వద్దని మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. వైసీపీ నేతల ఆదేశాలతోనే వీరి నియామకాలు జరిగాయని, ఇప్పుడీ సంస్థను ప్రక్షాళన చేయడంలో భాగంగానే వీరిని తొలగిస్తున్నట్టు తెలిపారు. ఫైబర్ నెట్‌లో నియమితులైన ఉద్యోగులను చాలామంది నాటి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు తమ ఇళ్లలో పనిమనిషులుగా, కారు డ్రైవర్లుగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. వీరికి ఫైబర్ నెట్ నుంచి వేతనాలు చెల్లించారని తెలిపారు.
ఫైబర్ నెట్‌ను కాపాడేందుకు కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. మొత్తం 410 మందికి నోటీసులు పంపామని,
అవసరాన్ని బట్టి ఉద్యోగులను నియమించుకుంటామని వివరించారు. ఇక, దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు ఫైబర్ నెట్ నుంచి చట్ట విరుద్ధంగా చెల్లించిన రూ. 1.5 కోట్లు వెనక్కి ఇవ్వాలంటూ ఆర్జీవీకి నోటీసులు పంపినట్టు తెలిపారు.

## శాంతాక్లాజ్ వేషధారణలో ధోనీ

### కుటుంబ సభ్యులతో కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్న ధోనీ

### వేడుకల్లో పాల్గొన్న భార్య సాక్షి, కూతురు జీవా

### ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన సాక్షి

దేశ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను ఈరోజు ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులందరూ చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. మరోవైపు టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కూడా తన కుటుంబంతో కలిసి క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నాడు. భార్య సాక్షి, కూతురు జీవాతో కలిసి సెలెబ్రేట్ చేసుకున్నాడు. ఈ సందర్భంగా ధోనీ శాంతాక్లాజ్ దుస్తులను ధరించాడు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో సాక్షి పోస్ట్ చేసింది. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మా హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తొలగించొద్దు

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ ఫైబర్ నెట్ నుంచి 410 మంది ఉద్యోగులను తొలగిస్తున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం... ఇప్పుడు ఉద్యోగులను తొలగిస్తోందని దుయ్యబట్టారు. వైసీపీపై కోపం ఉంటే తమతో పోరాడాలని... అంతేకాని తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తొలగించొద్దని అన్నారు.
వైసీపీ హయాంలో 30 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని అంబటి చెప్పారు. వాలంటీర్లకు ఉద్యోగాలు తీసేశారని విమర్శించారు. బాదుడే బాదుడు అంటూ తమ ప్రభుత్వాన్ని విమర్శించారని... ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 15,485 కోట్ల విద్యుత్ ఛార్జీలు బాదారని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని గతంలో చెప్పిన టీడీపీ నేతలు... ఇప్పుడు స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని చెప్పారు. అప్పుల కోసం చిప్ప పట్టుకుని తిరుగుతున్నారని... అప్పులతో ప్రభుత్వాన్ని నడిపే స్థితికి వచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఆదాయం పడిపోయిందని అన్నారు. సూపర్ సిక్స్ ఏమయిందని ప్రశ్నించారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# వినియోగదారులు, ఐఎస్ఐ సర్టిఫైడ్, మార్కింగ్, వస్తువులనే, కొనుగోలు చేయాలి

- జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి


**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,డిసెంబర్ 24:** నేటి ఆధునిక కాలం లో వస్తువు, మరియు సేవల వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువు కు రసీదు తీసుకోకపోవ డం వంటి నిర్లిప్తత అవగా హన లేమితో ఎన్నో విధా లుగా మోసపోతున్నారని హక్కుల గురించి స్పష్ట మైన అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా వినియోగదారుల వ్య వహారాలు ఆహార, పౌరస రఫరాల విభాగం ఆధ్వ ర్యంలో జాతీయ వినియో గదారుల దినోత్సవాన్ని 'వినియోగదారుల న్యాయ పాలనకు వర్చువల్ విధానం డిజిటల్ సౌలభ్యం' ఇతివృత్తం ఆధారంగా ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు ఐ ఎస్ ఐ సర్టిఫైడ్ మార్కింగ్ ఉన్న వస్తువులనే కొనుగోలు జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఆహారం ఔషధాలు విషయంలో గడువు తేదీని తప్పనిస రిగా పరిశీలించుకోవా లన్నారు. ఇటీవల వినియోగదారుల అభిరుచులు ఆలోచ నలను ప్రభావితం చేస్తూ వ్యాపార సంస్థలు మోస పుచ్చుతున్నాయని తగ్గింపు ధరలు ఒకటి కొంటే ఒకటి ఉచితం వంటి మాయలో పడి వినియోగదారుల నష్ట పోతున్నారన్నారు. ప్రతి వినియోగదారుడు కొను గోలు ప్రక్రియలో మేల్కో వాల్సిన అవసరం నేడే ఎంతైనా ఉందన్నారు వ్యాపార సంస్థల్లో జవా బుదారితనం నైతికత లోపించడం వల్ల విని యోగదారులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నా రన్నారు వస్తువులు, సేవల నాణ్యత, సామ ర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం వీటికి సంబం ధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే విని యోగదారుల హక్కన్నా రు. వినియోగదారుల ప్రయోజనార్థం, హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్ష ణ చట్టాన్ని 1986 డిసెం బర్ 24న అమల్లోకి తె చ్చార న్నారు. ఈ చట్టం ప్రకారం వినియోగదా రులకు హక్కులు సంక్ర మించాయన్నారు డీఎస్ ఓ ఉదయభాస్కర్ మాట్లా డుతూ వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువు సేవల నుంచి రక్షణ పొందే హక్కు, అవస రాలు తీర్చడమే కాకుం డా, దీర్ఘకాలం మన్నే వస్తు వులు, సేవలను పొందే హక్కు సమాచారం పొందే హక్కు అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి విని యోగదారు లకు రక్షణ కల్పించేందు కు, వస్తు నాణ్యత, బరు వు, స్వచ్ఛత, గురించి తెలియజేయాలన్నారు. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసు కునే హక్కు ఉందన్నారు. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచి దన్నారు. సముచిత రేటులో నాణ్యత,సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు వినియో గదారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటుచేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవా లోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు, వినియోగదారు లు మోసానికి గురైనప్పు డు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొం దడం. వినియోగదారులు నిరంతరం తమ హక్కు లను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతోఅవసరమన్నారు. పలువురు ఫారం నిర్వ హకులు వక్తలు మాట్లా డుతూ నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్లైన్లో,ఈ కామర్స్, టెలీ షాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారన్నా రు. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సం దేశాలతో మోసగించడం పెరిగిపోతున్నదని, దీంతో వినియోగదారుల హక్కు ల రక్షణకోసం కొత్త చట్టా ల ఆవశ్యకత ఏర్ప డింద న్నారు. 1986 నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందిం చారని. ఈ చట్టం 2020 సంవత్సరంలో అమ లులోకి వచ్చిందన్నారు. వాణిజ్య వ్యాపారాల్లో పనిచేసేవారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవ హరించినప్పుడు తక్కువ సమయంలో అతితక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ



వినియో గదారుల ఫోరాల్ని, కమి షన్లను ఆశ్రయించి వ్యక్తి గతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం ఉంద న్నారు. సైబర్ నేరాల కారణంగా దానిస్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారని, నూతన వినియోగదారు ల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగా హన కల్పించేందుకు పాఠశాల స్థాయి నుంచి, వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమ లుపై గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా తూనికలు కొలతలు శాఖ సహాయ నియంత్రణ అధికారి రాజేష్ మాట్లా డుతూ మానవుని జీవనశైలి ఉదయం లేచిన దగ్గర నుండి సాయంత్రం వరకు తూనికలు కొలతలతో పెనవేసుకుని ఉంటుందని ఉదయాన్నే లేచిన వెంటనే పాలు కొలత లుతో ఆరంభమవు తుందని తెలిపారు మనిషి పుట్టుకతో ఆడ, మగ అనే లింగ నిర్ధారణ తో పాటు శిశువు బరువు తూనికలతో ప్రారంభమై చనిపోయేటప్పుడు ఆరు అడుగుల స్థలం అనే కొలతతో ముగియడం జరుగుతుం దన్నారు. వ్యాసరచన వక్తృత్వపు పోటీలను గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నగదు మరియు ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్క రించారు ఈ కార్యక్రమం లో అద్దంకి అమరేశ్వర రావు, ఎం శ్రీనివాస్ నరేష్, బి వి జి సత్యనా రాయణ, జిల్లా మేనేజర్ పవర్ సారఫరాల శాఖ బాల సరస్వతి సహాయ మేనేజర్ నాగేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చెప్తాం అంతే అన్నీ కట్టడి చేస్తామా ఏంటి?

క్యూ కట్టిన బెల్ట్ షాపులు | బార్ షాప్ వద్ద టోకెన్ల వలె సందడి



కుక్కునూరు,పెన్ పవర్,డిసెంబర్ 25:ఏ వస్తువును అయితే ప్రభుత్వం నుంచి వద్దు(బ్యాన్ )అంటారో దానికి గుట్టు చప్పుడు కాకుండా గిరాకీ ఎక్కువగా ఉంటుంది.ప్రభుత్వం నుంచి బెల్ట్ షాపులను పెట్టొద్దు అనేసరికి వాటి కున్న గిరాకి మరొక దానికి లేదు.కొన్ని గ్రామాల్లో తక్కువలో తక్కువగా రెండు నుంచి మూడు బెల్ట్ షాపులు దర్జాగా సాగుతున్నాయి.తెలంగాణ మద్యానికి ఏ మాత్రం తీసిపోకుండా ఆంధ్రా మద్యం ఉండటంతో మద్యం ప్రియులు ఆంధ్రా మద్యానికి అలవాటు పడిపోయారు.ఎక్కువ దూరం వెల్లకుండానే ఎవరికి వారికి గ్రామంలోనే మందు లభించడంతో ఈ ఎఫెక్ట్ ప్రభుత్వం పై పడుతుంది. గ్రామంలో ఏదైనా ఘర్షణ వాతావరణం వేడెక్కిందంటే అందుబాటులో మద్యం దొరకటమే కారణం అంటూ ప్రతిపక్షాలు ఎత్తిపొడుస్తున్నాయి.ఉప్పేరు, కుక్కునూరు వైన్ షాపుల నుంచి పెట్టెలు పెట్టెలతో బెల్ట్ షాపులకు తరలిపోతున్నాయి.డొంక కదిలించి తీగలాగటం పోలీసులకు ఎక్సైజ్ శాఖ వాళ్లకు కొత్తేమీ కాదు.కానీ కొత్త మద్యం పాలసీ రాకముందు తెలంగాణ మద్యం పట్టుకొని అమ్మిన వ్యక్తి నుంచి సరఫరా చేసే వ్యక్తి వరకు తీగ లాగి కేసులు కట్టేవారు.కానీ ఇప్పుడు బెల్ట్ షాపు నుంచి తీగలాగి ఎక్కడి నుంచి వారికి వస్తుందో అక్కడి వరకు ఎందుకు వెళ్లడం లేదని సంబంధిత శాఖలను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బార్ షాప్ నుంచి బెల్ట్ షాపులకు సరుకు సప్లై చేస్తే షాపుపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా అడుగులు పడకపోవటం పట్ల రావాల్సిన అనుమానం ప్రజలకు వచ్చేస్తుంది.కుక్కునూరు,ఉప్పేరు బార్ షాప్ లు సిండికేట్ గా ఏర్పడి చక్కగా సాగుతున్నాయి.ఈ సిండికేట్ ఎంతసాగినా ఎవరైనా పట్టుకుంటే కేసు లేకుండా చూడాలి,మళ్ళీ యధావిధిగా సరుకు ఇవ్వాలనే ప్రతిపాదన బార్ షాప్ నిర్వాహకులకు బెల్ట్ షాప్ నిర్వాహకులు మొరపెట్టుకున్నారని సమాచారం.ఏం హామీ లభించినా స్టేట్ నుంచి స్క్వాడ్ వస్తే అందరికీ చమటలు పడతాయని కొందరు చింతిస్తున్నట్టు సమాచారం. (మరో సంచలన వార్త మీ పెన్ పవర్ లో త్వరలో)

## మల్లేపల్లిలో అతిపెద్ద హెూటల్ ప్రారంభం





**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, డిసెంబరు 25:** గండేపల్లి మండలంలో మల్లేపల్లి గ్రామ శివారున నిర్మించిన అతిపెద్ద రాయుడుగారి మిలటరీ హెూటల్ బుధవారం అతిరథమహారథుల మధ్య అంగరంగ వైభంగా ప్రారంభమైంది. రాజమండ్రికి చెందిన సాయి మాజేటి, సర్వజిత్ నట్టయి, జగదీష్ చాపరాల, రఘురాం ఏరుకొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాయుడుగారి మిలటరీ హెూటల్ ప్రారంభోత్సవానికి జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా హెూటల్లో పలు వంటకాల రుచులు చూశారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రాజమండ్రి నుంచి వైజాగ్ వరకు ఎక్కడా లేని విధంగా అన్ని హంగులతో ఈ హెూటల్ నిర్మాణం చేపట్టారన్నారు. అదేవిధంగా సామాన్యుడికి అందుబాటులో ధరలు ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం ఆనందకరమన్నారు. హెూటల్ కూడా ఎంతో ఆస్వాదకర వాతావరణంలో ఉందన్నారు. కుటుంబసమేతంగా ఈ హెూటల్ కు రావచ్చన్నారు. అనంతరం హెూటల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోర్పు సాయితేజ్, యువ నాయకులు జాస్తి వసంత్, కందుల చిట్టిబాబు, పరిమి బాబు, రామకుర్తి నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పోరుబాట పోస్టర్ విడుదల



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 25:**

కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్సార్ సీపీ పోరుబాట పోస్టర్ ను మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ బుధవారం ఆవిష్కరించారు. వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొట్టు మాట్లాడారు. చంద్రబాబు చేసిన ద్రోహాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం కరెంటు ఛార్జీలు పెంచేసిందని, తాము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామని చంద్రబాబు మాయమాటలు చెప్పారని విమర్శించారు.

అధికారంలోకి వచ్చిన 7 నెలల్లో రెండు సార్లు కరెంటు చార్జీలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. 15,085 కోట్ల రూపాయలు ప్రజల మీద భారం మోపేందుకు చూడడం దారుణమని అన్నారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పేరుమీద జనవరి 7వ తేదీన స్థానిక కరెంటు కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. తెలుగుదేశం అంటేనే అబద్దాల పుట్ట అని, వాళ్ళు ఎప్పుడు హామీలు ఇచ్చినా నెరవేర్చే అలవాటు లేదని ఆరోపించారు.

అవసరమైతే నిలదీస్తా, ప్రశ్నిస్తా అన్న పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని చీకొడుతున్నారని తెలిసి నెలకి ఒక ఏదో రకమైన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు.

కూటమి నాయకులు వారి వారి నియోజకవర్గాల్లో వరద సహాయం పేరుమీద లక్షలు దండుకున్నారని తెలిపారు.

# స్వర్ణ పంచాయితీకి రికార్డులను అప్లోడ్ చేస్తున్న ఏపూరు గ్రామపంచాయతీ






**ఏలూరు డిసెంబర్ 25 పెన్ పవర్:** పంచాయతీల్లో పన్నుల వసూళ్లలో అక్రమాల చర్యలు చేపట్టిన కూటమి ప్రభుత్వం డిజిటల్ లావాదేవీల అమలుకు రూపొందించిన స్వర్ణ పంచాయితీ వెబ్ సైట్ రూపకల్పనకు దెందులూరు నియోజకవర్గం ఏపూరు గ్రామపంచాయతీ రికార్డు సిద్ధం చేస్తున్నట్లు శివయ్య తెలిపారు.దీనిలో భాగంగా పంచాయతీ కార్యాలయంలోని 32 దస్త్రాలకు సంబంధించిన రికార్డుల్లోని సమాచారం ఆధారంగా నివాసిత గృహాల ఇంటి యజమానులు చెల్లించాల్సిన ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, కొళాయి పన్నులతో పాటు పనులకు సంబంధించిన పొందుపరుస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రజల వినియోగం స్వర్ణ పంచాయితీ సేవలు ఆన్ లైన్ లోకి అందుబాటులోకి చేస్తున్నందున రికార్డులను అంతర్జాలంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. రికార్డుల అప్లోడ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆన్ లైన్ లో పన్నుల చెల్లింపు విధానం ప్రారంభమవుతుందన్నారు. ఈ సేవలు అందిపుచ్చుకొని గ్రామంలోని ప్రజలు ప్రపంచంలో ఎక్కడ జీవిస్తున్నా సొంత ఊరిలోని నివాస భవనంతో పాటు, ఇతర భవనాలకు నేరుగా ఆస్తి పన్ను, ఇతర పనులు చెల్లించే సేవలు అందుబాటులోకి రానున్నాయి అన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 25**: గండేపల్లి మండలం రాగంపేట గ్రామంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్బంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మంది జరుపుకునే పండగ క్రిస్మస్ అన్నారు. యేసు జన్మించిన ఈ శుభదినం రోజున అందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని కోరుకుంటున్నానన్నారు. అందరికి క్రిష్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లా ప్రసాద్, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, కాయల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా






**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:25:**రాజానగరం నియోజవర్గంలో ఇటీవల కాలంలో మృతి చెందిన అనారోగ్యంతో బాధపడు తున్న వారి కుటుంబ సభ్యులను నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శించారు.

సీతానగరం మండలంలో ఉండేశ్వరపురం గ్రామంనందు ఇటీవల కాలంలో కారంకి కృష్ణ ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో మృతి చెందిన సందర్భంగా హూ ఆర్ యు ఒక కుటుంబ సభ్యుల నేడు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శించి ఇటీవల కాలంలో సుద్ధపల్లి సూర్యరావుమృతి చెందిన సందర్భంగా వారి యొక్క కుటుంబ సభ్యులను నేడు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఓ ఇంటి వాడవుతున్న అనపర్తి దేశం పార్టీఇన్చార్జి "మనోజ్ రెడ్డి"..





**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 25.**అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల తనయుడు తెలుగుదేశం పార్టీ అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ మనోజ్ రెడ్డి ఓ ఇంటి వాడు అవుతున్నారు. మనోజ్ రెడ్డికి చిత్తూరు జిల్లా తిరుపతికి చెందిన పారిశ్రామికవేత్త ఆవుల శ్రీగిరి ప్రకాష్ రెడ్డి సుమల దంపతుల కుమార్తె సుమేఘతో బుధవారం నిశ్చితార్థం జరిగింది. రామకృష్ణారెడ్డి వియ్యాలవారు హైదరాబాదులో నివాసం ఉంటున్న కారణంగా బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ కళ్యాణ మండపంలో నిశ్చయ తాంబూలాల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మనోజ్ రెడ్డి సుమేఘలను ఆశీర్వదించడానికి రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖులు హాజరయ్యారు. ఆశీర్వదించిన వారిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,

మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వేగుళ్ళ జోగేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, సుజనా చౌదరి,

మాజీ ఎంపీ మురళీమోహన్, మాజీ మంత్రులు కుందూరి జానారెడ్డి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు యనమల రామకృష్ణుడు, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జాయింట్ డైరెక్టర్ కర్రి రామ్ గోపాల్ రెడ్డి( రాంజీ),రిటైర్డ్ ఈఎన్సీ జగన్నాథ రావు,

రిటైర్డ్ జీఎం కుమారస్వామి,

హైకోర్టు అడ్వకేట్ నల్లమిల్లి శివారెడ్డి, ప్రముఖ హీరో బెల్లంకొండ శ్రీనివాస్, నిర్మాత బెల్లంకొండ సురేష్ ల పాటు ప్రముఖ వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, సినిమా ప్రముఖులు ఆ చిన్నారులను ఆశీర్వదించారు.

## ఏసు లోక రక్షకుడిగా ఉద్భవించాడు - గూడూరి




**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 25:**
ఏసు లోక రక్షకుడిగా ఉద్భవించి మానవుల పాపపరిహారార్థమై తన రక్తాన్ని చిందించారని బాపూజీ ఇంగ్లీష్ మీడియం కాన్వెంట్ కరస్పాండెంట్ గూడూరి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పాఠశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఏసుక్రీస్తును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రేమ,దయ,ఓర్పు సహనం వంటి గుణాలకు పెట్టింది పేరు ఏసుక్రీస్తు నే అని పేర్కొన్నారు. తల్లి మరియా తన బిడ్డను ఎంతో సన్మార్గంలో ప్రయాణించేలా తన బిడ్డను పెంచింది అన్నారు. నేటి తల్లులు తల్లి మరియాను ఆయన ముద్దుల బిడ్డ అయినా ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకొని తమ బిడ్డలను అదేవిధంగా పెంచాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. క్రిస్మస్ ని పురస్కరించుకొని విద్యార్థులు వివిధ వేషధారణలతో ప్రదర్శించిన క్రీస్తు జననం నాటికలు, క్రైస్తవ గీతాలు, నృత్య ప్రదర్శనలు చూపర్లను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజశ్రీ ఉపాధ్యాయులు కనకదుర్గ సునీత లలిత సుజీ చంద్రలేఖ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సదరం క్యాంపులను ఏర్పాటు చెయ్యాలి:బొక్కా ప్రసాద్



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్ 25:**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంపు పై ఇచ్చిన హామీ నెరవేర్చి అవ్వ తాతలకు విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలిచారు.ఎవరైనా దివ్యాంగులు పెన్షన్ పొందలంటే సదరం సర్టిఫికేట్ తప్పనిసరి.శారీరక వైకల్యం ,ఏదైనా ప్రమాదం జరిగి అవయవాలు కోల్పోయిన వారికి ఆర్థో, అందత్వం, వినికిడి, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ జారీ చేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం అందించే పింఛన్, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ ,ఆర్టీసీ బస్సులు, రైళ్లలో ప్రయాణ చార్జీల్లో రాయితీలు, సదరం సర్టిఫికెట్ ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఐతే ఈ సదరం సర్టిఫికేట్ పొందేందుకు సచివాలయంలో కానీ మీ సేవ కేంద్రాల్లో ఈ సదరం సర్టిఫికేట్ కొరకు దరఖాస్తు చేసుకునే వారు ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. వారికి అందుబాటులో ఉన్న హాస్పటల్లో స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత వివిధ రకాల కొలమానాలు బట్టి వైద్యులు సర్టిఫికేట్ మంజూరు చేస్తారు. ప్రస్తుతం సదరం సర్టిఫికేట్ కు స్లాట్స్ అందుబాటులో వున్నప్పటికీ బుక్ చేసుకున్న తర్వాత వెయిటింగ్ లిస్ట్ లో ఉండడం వల్ల ఇటీవల ప్రమాదంలో లేదా ప్రాణాంతక జబ్బులు వల్ల అవయవాలు కోల్పోయిన అర్హులైన పేదవారు ఈ సదరం సర్టిఫికేట్ లేక అటు ప్రభుత్వం ద్వారా అందే పెన్షన్ కానీ ,ఇతర స్కీములు కానీ పొందుటకు ఇబ్బందులు పడుతున్నారని ఎవరైతే సదరం సర్టిఫికేట్ కొరకు దరఖాస్తు చేసుకుని వెయిటింగ్ లిస్టులో వున్న వారిని గుర్తించి వారికి త్వరితగతిన సదరం సర్టిఫికెట్లు అందించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేసి,సదరం క్యాంపులను ఏర్పాటుచేసి దివ్యాంగులకు మేలు చెయ్యాలని కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో సిద్ధార్ధ విద్యార్థుల ప్రతిభ



**రావులపాలెం/కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్25:**రావులపాలెం సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరచినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం తెలిపారు.కాకినాడ జిల్లా కాకినాడ ద్రోణ బ్యాట్మెంటేషన్ ఇండోర్ స్టేడియంలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో కటాస్ (ఏ) విభాగంలో యాంద్ర తేజశ్రీ వెంకట కృష్ణారెడ్డి బ్రాంజ్ మెడల్, (బి) విభాగంలో శ్రీయాద్రి శివశంకర్ గోల్డ్ మెడల్, పడాల గణేష్ సాయి పవన్ రెడ్డి సిల్వర్ మెడల్, (సి) విభాగంలో తలారి తేజ విష్ణ రూప గోల్డ్ మెడల్, (బి) విభాగం బొరుసు దివాకర్ సిల్వర్ మెడల్, (సి) విభాగంలో ఎలమర్తి కార్తికేయ సిల్వర్ మెడల్, గుబ్బల అనిల్ వంశీ బ్రాంజ్ మెడల్, (డి) విభాగంలో కర్రి లీలా శ్రీ ప్రణీత్ రెడ్డి గోల్డ్ మెడల్, గర్ల్స్(ఏ)విభాగంలో వాసంశెట్టి దీపిక గోల్డ్ మెడల్, (సీ ) విభాగము సత్తి విజయసాయిరెడ్డి సిల్వర్ మెడల్, బొటనవెల్లి యుగల శ్రీ సాయి బ్రాంజ్ మెడల్, కర్రి పూర్ణేష్ రెడ్డి సిల్వర్ మెడల్స్ సాధించినట్లు స్కూల్ కరాటే కోచ్ టి వెంకటలక్ష్మి తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థులను స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అభినందించారు.

## విద్యార్థులకు ఏఎస్ డిఎస్ సంస్థ దుప్పట్లు పంపిణీ



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 25.**మండలంలోని కోతులగుట్ట నందు ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల,కాలేజీ హాస్టల్లో ఉంటున్న 270 మంది విద్యార్థులకు ఏఎస్ డిఎస్ సంస్థ డైరెక్టర్ వి గాంధీ బాబు సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఓ స్వరాజ్యం మాట్లాడుతూ విద్యార్థులకు 54వేలు విలువగల దుంపట్లు అందించినందుకు ఏఎస్ డిఎస్ సంస్థ డైరెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వి హరిబాబు,నాట్వాన్ సంఘం ఉపాధ్యక్షురాలు సోయం నాగమణి,క్లస్టర్ కోఆర్డినేటర్స్ నెరుపటి రవి,పూజిత,కాలేజీ ఉపాధ్యాయురాలు విజయ రాణి,కాలేజీ సిబ్బంది,ఏఎన్ఎం పాల్గొన్నారు.

## అనంతపల్లిలో రంగా విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు



**గోపాలపురం,పెన్ పవర్, డిసెంబర్ 25:**నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం అనంత పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి మోహన్రంగా విగ్రహ ఆవిష్కరణ గురువారం జరగనున్నదని రంగా మిత్రమండలి కాపు సంఘం నాయకులు తెలిపారు. రంగామిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఈ విగ్రహాలను రాష్ట్ర టూరిజం పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాజీ డిసీసీబి చైర్మన్ కరాటం రాంబాబు సంయుక్తంగా ప్రారంభించనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజుతో పాటు పలువురు శాసనసభ్యులు,మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు,పలువురు ప్రముఖులు హాజరు అవుతారని ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాపు సోదరులు అభిమానులు శ్రేయోభిలాషులు తరలిరావాలని కోరారు.

## అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలో మంత్రి వాసంశెట్టి సుభాష్.



**రామచంద్రపురం పెన్ పవర్,డిసెంబర్ 25:** దేశంలో రాజకీయాలకి వన్నె తెచ్చిన రాజ నీతిజ్ఞుడు, భారతదేశ పూర్వ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా బుధవారం నాడు రామచంద్రపురంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ వాజపేయి మానవతా విలువలు, అంకిత భావం,గొప్ప ఆదర్శ భావాలు కలిగిన వ్యక్తిగా కొనియాడారు. వ్యక్తిత్వం, సమర్థత, అనుభవం కలగలిపిన అజాత శత్రువుగా భారతదేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తన సహచరుడు, బిజెపి అగ్రనేత ఎల్కే అద్వానీ పరస్పర సహకారంతో భారతీయ జనతా పార్టీని స్థాపించి సమర్థవంతుడైన నాయకునిగా, భారతదేశ ప్రధానిగా పాలన అందించి దేశ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించారన్నారు. విలక్షణ రాజకీయ దురందరుడిగా, సాహిత్యాభిలాషిగా, పాత్రికేయునిగా, బహుభాషా కోవిదుడుగా కీర్తి ప్రతిష్టలు సంపాదించు కున్నారన్నారు. అలాగే 1994 లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గెలుచుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ మహనీయుని స్మరించుకోవడం ఆనందకరమన్నారు. నేటితరం రాజకీయ నాయకులు స్వర్గీయ వాజపేయి ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజపేయి సేవలను శత జయంతి వేడుకలో కొనియాడారు





**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 25.**దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా మండలంలోని కోతులగుట్ట ప్రభుత్వ హాస్పటల్ నందు రోగులకు రొట్టెలు,పండ్లు,స్వీట్స్ అందించారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నోముల రామారావు,మాజీ ఎంపీపీ పాయం వెంకయ్య మాట్లాడుతూ దేశ ప్రజల కోసం రైతు కిసాన్ కార్డులు,ప్రధాని సడక్ యోజన,గ్రామీణ లింక్ రోడ్స్,పోక్రాన్ అనుపరిక్ష, భారత్ చంద్రయాన్ మిషన్, గ్రామీణ అభివృద్ధి కి 65 శాతం నిధులు,అంత్యోదయ అన్నపూర్ణ కార్డులు మొదలగు పథకాలను ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.హాస్పటల్ సూపర్డెంట్ మహేష్ రోగులకు అందిస్తున్న సేవలను గుర్తించి శాలువాతో సత్కరించారు.వాజపేయి శతజయంతి సందర్భంగా హాస్పటల్ ఆవరణలో పండ్ల మొక్కలను ఆయన గుర్తుగా నాటారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు కరక పవన్, రమణారెడ్డి,మోదుగు పెరమయ్య,ముత్యాల రాంబాబు,జిల్లా కిసాన్ మోర్చా సత్యనారాయణ,చీమడి బోయిన వెంకటేశ్వర్లు,అంగర రామకృష్ణ కొవ్వాల రాజ, అంగర నటరాజ్,బచ్చులకోరు నారాయణ,వెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుడు అనిల్ కు అండగా టీడీపీ యువగళం

**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 25:**ఇండో నేపాల్ టెన్నిస్ బాల్ క్రికెట్ నందు ఆడే అవకాశం వచ్చిన యువగళం సభ్యులు కొండే అనిల్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకుని అతని ఆశయాన్ని బతికించాలనే ఆలోచనతో యువగళం సభ్యులు అన్న దేవరపేట టీడీపీ కార్యాలయంలో 50000 రూపాయల చెక్కును అతనికి అందించటం జరిగింది. పది మందికి సాయం చేసే ఆలోచన ఉన్న వ్యక్తి అనిల్ అని, అలాంటి వ్యక్తి క్రీడల్లో ఉన్నతమైన స్థానానికి వెళ్తే మన ఊరు నుండి ఇంకో పది మంది క్రీడల్లో రానిస్తారని, అందుకే అతనికి అండగా నిలబడటం జరిగిందని యువగళం సభ్యులు తెలియజేయటం జరిగింది. అదేవిధంగా అనిల్ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జి.వి.ప్రసాద్, కూచిపూడి లక్ష్మణరావు, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్, కూచిపూడి నరేంద్ర, లకంసాని ఆదిత్య, తొండేపు భరత్, కూచిపూడి సురేంద్ర, గన్నమని అమ్మిరాజు, కూచిపూడి తేజ, కూచిపూడి జగన్, తొండేపు రమేష్, కూచిపూడి శివ, తొండేపు వినోద్, కూచిపూడి విజయ్ తదితరులు ఉన్నారు.



## సత్యదేవుని సన్నిధిలో ఏపీ హైకోర్టు జడ్జి



**అన్నవరం,పెన్ పవర్, డిసెంబర్ 25:**ఏపీ హైకోర్టు జడ్జి కిరణ్మయి మందవ కాకినాడ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యదేవుని సన్నిధికి బుధవారం విచ్చేశారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆమెకు దేవస్థానం ఆలయ అధికారులు అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనములు అందించగా ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి కొండలరావు వీఆర్వో డివిఎస్ కృష్ణారావు స్వామివారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందించారు. ఆమె వెంట తుని కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా అధ్యక్షులు దుర్గారావుకి ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ పరామర్శ




**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 25:**తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తల్లి దున్నా వీరమ్మ(102) ఇటీవల మరణించారు. ఏపిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల, రాష్ట్ర కార్యదర్శి బి.ఏ.సాల్మన్ రాజు, ఉపాధ్యాయ పత్రికా సంపాదకులు షేక్ జిలాని, ఏలూరు జిల్లా కార్యదర్శి కె.ఎన్.రమ తదితరులు దుర్గారావును పైడిమెట్టలోని స్వగృహంలో పరామర్శించి వీరమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంజుల మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమానికి మంచి నాయకుణ్ణి ఆమె అందించారని, దుర్గారావు ఉద్యమంలో ఉంటూనే తల్లి పట్ల శ్రద్ధ కలిగి ఉండడం ఆయనకు గొప్ప దీవెనలు అని అన్నారు. తన కుటుంబాన్ని పరామర్శించిన ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీకి దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లికానుక చెక్ అందజేత



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబరు 25:** జగ్గంపేట నియోజకవర్గంలోని ఆడపిల్లలకు భరోసా ఇచ్చేందుకు పెళ్లి సమయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రూ.20వేలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా బుధవారం జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో కిర్లంపూడి గ్రామానికి చెందిన నేదూరి లక్ష్మణరావు కుమార్తె అశీశ్వరిదేవి, కొలిబోయిన బాబి దంపతులకు టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా రూ.20వేలు చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చదరం చంటిబాబు, జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలతరాంబాబు, జిల్లా నాయకులు తూము కుమార్, కిర్లంపూడి క్లస్టర్ ఇంచార్జ్ కుర్ల చిన్నబాబు, జాస్తి వసంత్, జీను మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత



**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 25:** నందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పైడిమెట్ట గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2023-2024 పదవ తరగతి పరీక్షలలో ఉన్నత ఫలితాలు సాధించిన గ్రామంలోని విద్యార్థులను గుర్తించి మొదటి, రెండవ బహుమతులు వారికి ప్రోత్సహంగా ఇవ్వడం జరిగింది. ప్రత్తిపాటి నిస్సి సాగర్ కు మొదటి బహుమతిగా 1500 నగదు బహుమతి, షీల్డ్, మెరిట్ సర్టిఫికేట్, రెండవ బహుమతిగా కొప్పాక లాస్యకు 1000 నగదు బహుమతి, షీల్డ్, మెరిట్ సర్టిఫికేట్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఆలీ, సెక్రటరీ కొడమంచిలి చంద్రశేఖర్, విద్యార్థుల తల్లితండ్రులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మేస్తున్న పొగ

-జాలిపూడి లో రోడ్ల వెంబడి చెత్త కాల్చివేతతో ఇబ్బందులు



**ఏలూరు డిసెంబర్ 25 పెన్ పవర్ :** గ్రామాల్లో నివసించేవారు పల్లె గాలిని పిలుస్తూ ఎంతో ఆరోగ్యంగా జీవిస్తున్నారు అని అనుకుంటారు. వాస్తవానికి ఆ పరిస్థితులు గతంలో ఉండేవి. దేశ రాజధాని ఢిల్లీని తలపిస్తూ కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. అందుకు కారణం గ్రామంలోని వ్యర్థాలను, పంట పొలాల్లో రైతులు వ్యర్థాలను కలియ దున్నకుండా, రోడ్ల వెంబడి చెత్తను నిప్పంటించి తగలేస్తున్నారు. పచ్చటి పైర్లు,చెట్ల మధ్య సస్యశ్యామలంగా స్వచ్ఛమైన గాలి దొరికే పల్లెల్లో పొగ కాలుష్యం జనాలను అవస్థలకు గురిచేస్తోంది. పర్యవసానంగా వచ్చే పొగను పిలుస్తూ శ్వాస కోస సంబంధిత వ్యాధులతో బాధపడేవారు అధికమవుతున్నారు. ప్రస్తుతం చలికాలం కావడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే పరిస్థితి లేకపోలేదు ఇక రహదారుల్లో ప్రయాణించే వాహనదారులు పొగవల్ల నానా అవస్థలు పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనం కనిపించగా ప్రమాదాల బారిన పడుతున్నారు. మధ్యాహ్న సమయంలో సైతం పొగ కారణంగా వెళ్లాల్సి వస్తోంది. రాను రాను పరిస్థితులు ఇలాగే ఉంటే పల్లెల్లో కూడా గాలి నాణ్యత తగ్గి ఆక్సిజన్ సిలిండర్లు ఇంట్లో పెట్టుకోవలసిన ఏర్పడతాయని హెచ్చరిస్తున్నారు. అధికారులు చొరవ తీసుకుని రోడ్ల వెంబడి చెత్తను తగుల పెట్టకుండా పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల కోరుతున్నారు.

## 26 నుంచి పీసా గ్రామ సభలు

**గంగవరం,పెన్ పవర్, డిసెంబర్ 25 :** వివిధ గ్రామాల్లో వాయిదా పడిన పీసా గ్రామసభలను తిరిగి ఈ నెల 26 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈ నెల 26న పంద్ర పోలు, పిడతమామిడి, 27న మర్రిపాలెం, భయ్యనపల్లి, గంగవరం, కొత్తాడ, 28న జడేరు, ఎండపల్లి, మోహనాపురం, 30న మొల్లేరు గ్రామాల్లో పీసా గ్రామసభలు నిర్వ హించి, ఉపాధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.



# విద్యార్థులకు, విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు డీఈవో సలీం భాష



**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,డిసెంబర్ 25:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజ నాత్మకతను, పరిశోధనాసక్తిని వెలికి తీస్తూ ప్రోత్సహించే ల క్ష్యంతో విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించను న్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను భావి శాస్త్ర వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసింద న్నారు. సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచన లకు పదును పెట్టి ఆవిష్క రణలు చేసేలా పాఠశాల స్థాయి నుంచే ప్రోత్సహిం చాలని లక్ష్యంగా నిర్దేశిం చారన్నారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి వచ్చిన ఉత్తమ ఆలోచనలను పరిగణ నలోనికి తీసుకొని వి ద్యార్థులు ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు నాణ్యమైన, సమాజ హిత, వినూత్నమైన ప్రాజెక్టులను తయారు చేయాలని సూచించారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతికత. ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సమాచార రంగం, సేంద్రియ వ్యవసాయం, విపత్తుల నిర్వహణ, నమూనాలు,,వ్యర్థాలు, వనరుల నిర్వహణ వంటి ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు..ప్రతి పాఠశాల నుంచి వీటిలో ఏదో ఒక ప్రాజెక్టును తయారు చేసి జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రద ర్శించాలన్నారు. జిల్లా స్థాయి ప్రదర్శనలోనిఉత్తమ ప్రదర్శ నలు త్వరలో జరుగనున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా నుంచి ప్రదర్శిస్తారు. కోనసీమ జిల్లా విద్యా శాఖ ఆధ్వ ర్యంలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ను విజయవంతంగా నిర్వ హించేందుకు తగిన మార్గదర్శకాలను విడు దల చేశారు.మండల స్థాయి ప్రదర్శనకు సంబంధించి తేదీ సమయాలను 29వ తేదీకి ముందు తెలియజేయాల న్నారు మండలంలోని అన్ని యాజమాన్య పాఠ శాలలు తప్పని సరిగా పాల్గొనాలన్నా రు. పాల్గొనలేని పాఠశాలల వివరాలను జిల్లా సైన్స్ అధి కారికి అందజేయాలన్నా రు.ప్రతి మండలానికి ఒక నోడల్ హెచ్‌ఎం ను ఎంపిక చేసి, వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజే యాలన్నారు..ప్రదర్శన నిర్వ హణకు తగిన వేదికలను ఎంపిక చేసి, ఈ వివరాలను 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా సైన్స్ అధికారికి సమర్పించాలని ప్రదర్శనలో ప్రద ర్శితమయ్యే ప్రాజెక్టులు శాస్త్రీయతను ప్రతిబింబించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థా నంలో నిలవడానికి పటిష్ఠ ప్రణా ళికలు రూపొందించాల న్నారు.జిల్లా సైన్స్ అధికారి మండల విద్యాశాఖ అధి కారులతో సమన్వయం చేస్తూ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిం చాలన్నారు. మండల స్థాయి ప్రదర్శన వివరాలపై పూర్తి నివేదికను 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్న జి వి ఎస్ సుబ్ర హ్మణ్యం జిల్లా సైన్స్ అధికారిని సెల్ నెంబర్ 9640188525 లో సంప్రదిం చి నివృత్తి చేసుకోవచ్చున్నారు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన తేదీ త్వరలో ప్రకటించబడుతుందన్నారు.


# సంత్ సేవాలాల్ మహారాజ్ దివ్య మందిరం ప్రతిష్ట మహోత్సవం





**టీ నర్సాపురం, పెన్ పవర్, డిసెంబర్ 25:** సంత్ సేవాలాల్ మహారాజ్ సప్తాహాల్లో భాగంగా బంజారా బజరంగీ భేరి ఆధ్వర్యంలో కృష్ణాపురం గ్రామం నందు సద్గురు సేవాలాల్ మహారాజ్ దివ్య మందిరాన్ని ప్రతిష్టి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారా జాతికి తండా రాజ్యాన్ని స్థాపించి, గోర్ జాతిని చీకటి నుండి వెలుగుల్లోకి తీసుకువచ్చిన సంస్కర్త, పోరాట యోధుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. బంజారా బజరంగీ భేరి కమిటీ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ హనుమాన్, హాథీరామ్, సేవాలాల్ బంజారా త్రిమూర్తులు అని, గోర్ బంజారా ధర్మాన్ని పరిరక్షణ కోసం వారి విగ్రహాలను ప్రతి తండాల్లో వ ప్రతిష్టించాలని అన్నారు. బంజారా సంఘ సీనియర్ నాయకులు బాదావత్ లక్ష్మణ స్వామి నాయక్ మాట్లాడుతూ బంజారా జాతిని మధ్యపానానికి దూరంగా ఉండాలని జాతిని ఉద్ధరించిన సంఘ సంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహా భోగ్, జెండా ఆవిష్కరణ, మొక్కలు నాటడం, సేవాలాల్ విగ్రహ దాత భూక్యా నాగమణి మరియు దాతలకు సన్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జరభల చందా నాయక్, ధరావత్ ప్రవీణ్ నాయక్, పూర్ణయ్య నాయక్,భూక్యా బిగనాథం, భద్రయ్య నాయక్, స్వామి నాయక్, ధరావత్ రమేష్, భూక్యా వాలి, హసవత్ వెంకటేశ్వరావు, భూక్యా సుగాలి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ముఖ్యులు



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 25:** దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ఒకరని కొత్తపేట బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో వాజపేయి శతజయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇప్పటివరకు నాయకులుగా పుట్టి ప్రధాని పగ్గాలు చేపట్టింది ఇద్దరేనని వారిలో వాజపేయి అయితే మరొకరు నరేంద్ర మోదీ అని అన్నారు. వాజపేయి ఆలోచలను ప్రధాని మోదీ అనుసరిస్తున్నారన్నారు. దేశంలో మౌలికవసతుల కల్పనకు వాజపేయి బీజం వేస్తే దాన్ని మోదీ వటవృక్షం చేశారన్నారు. విద్యతో పాటు,నైపుణ్యం,డిజిటల్ విద్య, డిజిటల్ ఎకానమీ వరకు అన్నింటినీ గ్రామాల చెంతకు చేర్చారని ప్రశంసించారు. నాటి వాజపేయి ప్రభుత్వం దేశ అణ్వస్త్ర సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తే ప్రస్తుతం మోదీ సర్కారు అణ్వాయుధాలను భూమ్యాకాశాల నుంచి ప్రయోగించే సామర్థ్యానికి తీసుకెళ్లిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలిగ్రామ్ మెంబర్ మేడపాటి కృష్ణారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు, కొవ్వూరి సీతారామరెడ్డి,పి.రాజు, కర్రీ గంగిరెడ్డి,గొలుగూరి చంద్రా రెడ్డి, కోణాల శివానంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 25:** క్రిస్మస్ సందర్భంగా బుధవారం జగ్గంపేటలో 15 మంది పిల్లలకు నూతన వస్త్రాలు, దుప్పట్లను క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ చైర్మన్ జుత్తుక నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఎక్కడ నుంచో వలస వచ్చి జగ్గంపేటలో గుడారాలు వేసుకుని తలదాచుకుంటున్న కుటుంబాలలోని పిల్లలకు క్రిస్మస్ సందర్భంగా వస్త్రాలను అందజేయడం సంతోషంగా ఉందని నాగేశ్వరరావు పేర్కొన్నారు. క్యాండిల్ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా చేపట్టిన ఈ కార్యక్రమానికి సహకరించిన బుజ్జి, రెడ్డి, జీవన్ కుమార్ కు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవచేసే గుణాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజేష్, కరుణ కుమార్, ప్రసాద్, నూకరాజు, తేజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు పై ఎమ్మెల్సీ తప్పుగా మాట్లాడటం సరైన పద్ధతి కాదు

## రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.25** రంపచోడవరం ఎం.ఎల్.ఎ.మిరియాల శిరీష దేవి పై వై.సి.పి. ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్,విద్యుత్తు ఛార్జీల పై తప్పుగా మాట్లాడటం సరైనా పద్ధతి.కాదు అంటూ రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్,సెక్రటరీ బి.నరేష్ ఖండించారు.రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రానరేష్ మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో నిత్యావసర వస్తువులు,మూడు వేల రూపాయలు టర్పాలిన్లు,వరద బాధితులు అందరికి అందే విదంగా మన ఎం.ఎల్.ఏ.మిరియాల శిరీషదేవి బాధ్యత తీసుకున్నారని,అన్నారు.

అసెంబ్లీ సమావేశంలో పోలవరం నిర్వాసితుల సమస్యలపై తన నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షకు అనుగుణంగా అసెంబ్లీలో మాట్లాడిన మొట్ట మొదటి ఎం.ఎల్.ఏ.శిరీషదేవి అని కొనియాడారు.వై.సి.పి.ప్రభుత్వం హయాంలో విద్యుత్తు చార్జీల పెంచే విధంగా జి.ఓ.ఇచ్చిన ప్రభుత్వం మీది మళ్లీ విద్యుత్తు పై ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడడం విడ్డూరంగా ఉందని,విమర్శించారు.

ఎం.ఎల్.ఏ.శిరీషదేవి వద్దకు ప్రజలు వెళ్ళినప్పుడు ఎం.ఎల్.ఏ.సెక్యూరిటీ పి.ఎ.లు సెల్ ఫోన్లు తీసుకుని ప్రజలను కూటమి నాయకులు ఇబ్బంది పెడుతున్నారని, అని ఎమ్మెల్సీ మాట్లాడడం చాలా దురదృష్టకరం,

టిడిపి ఇంటెలిజెన్సీ రిపోర్టుఎం.ఎల్.ఏ.కు వ్యతిరేకంగా ఉన్నాయి.నియోజకవర్గానికి కొత్త ఇన్చార్జి ని, నియమిస్తున్నారని,అనంత ఉదయ భాస్కర్ మాట్లాడడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయి.

దళితుడిని చంపి జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చి ఎన్నికల్లో ఘోర ఓటమిని చూసిన,తర్వాత కూడా అనంత బాబు ఏమి మాట్లాడాలో తెలియక అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని,అన్నారు.గోదావరి వరదల సమయంలో ప్రజలను పోలవరం ప్యాకేజి విషయంలో నిర్వాసితులను జి ఓ నెంబర్ 3 విషయంలో ట్రైబల్ ను దళితుడిని చంపి దళిత సమాజానికి మోసం చేసి అన్యాయం చేసిన దుర్మార్గుడు ఆనంత ఉదయ భాస్కర్,మరొక సారి మా ఎం.ఎల్.ఏ.శిరీష దేవి పై తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మరం భాస్కర్,గురించి మాట్లాడితే ఎలా బుద్ధి చెప్పాలో,అలా చెప్పుతామంటూ హెచ్చరించారు.ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు.




# ఏసు లోక రక్షకుడు - పాస్టర్ తిమోతి



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 25:** ఏసుక్రీస్తు తల్లి మరియ గర్భమున జన్మించి భూలోకంలో అడుగు పెట్టారని పాస్టర్ తిమోతి అన్నారు. గోపాలపురంలో క్రైస్తవ విశ్వాసులు మోసాల . కుమారి కొండలరావు ,నాగ జ్యోతి పలయ్య దంపతుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి క్రిస్మస్ వేడుకలు వారి గృహం వద్ద ఘనంగా జరిగాయి. పాస్టర్ తిమోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రిస్మస్ వేడుకలకు పలువురు విశ్వాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాస్టర్ తిమోతి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం మానవాళికి శుభదినం గా అభివర్ణించారు. ఆయన జీవితం సమాజానికి ఒక ఆదర్శం అన్నారు. ప్రేమ, దయ, జాలి, ఓర్పు వంటి ఎన్నో ఉత్తమ గుణాలు ఆయన సొంతం అన్నారు. తల్లి మరియ బాల్యం నుండి ఏసుప్రభును గొప్ప సంస్కారం వంతుడిగా తీర్చిదిద్ది అన్నారు. ప్రతి ఒక్కరూ బైబిల్ మత గ్రంథాన్ని అనుసరించి నడుచుకోవాలన్నారు. మానవ దైనందిక జీవితానికి సంబంధించిన ఎన్నో నిజాలు బైబిల్లో దాగి ఉన్నాయి అన్నారు. బైబిల్ పట్టణం కారణంగా ఎన్నో మంచి లక్షణాలను అలవర్చుకోవచ్చు అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి మిఠాయిలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ నతానియల్ దైవ సందేశాన్ని ఇచ్చారు.మహిమ జ్యోతి,భారతి,పాముల రమణమ్మ,మేరీ,సంధ్య,దావీదు తదితరులు పాల్గొన్నారు.

# 21 మందిపై బైండోవర్ కేసులు నమోదు




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 25 :** జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో 21 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. కిర్లంపూడి లో 13 మందిపై, జగ్గంపేటలో ముగ్గురిపై, గండేపల్లి లో ఐదుగురిపై కేసులు నమోదు చేశామన్నారు. ఎవరైనా గుండాట, పేకాట, కోడిపందాలు, బొమ్మ బొరుసు, క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

# మారుమూల ప్రాంతాలకు విద్య చేరాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 25:** విద్య లేని మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యనందించాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. ఆ ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మండలంలోని కొండ్రుపోలు కొత్త కాలనీలో బుధవారం ఆయన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా ప్రాంతాల్లో పిల్లలు ఉన్న ప్రాంతానికి దూరంగా అంగన్వాడీ కేంద్రాలు ఉంటున్నాయని చెప్పారు . అలాంటి కేంద్రాలను గుర్తించి తనకు తెలియజేస్తే అక్కడ నూతనంగా కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇవే కాకుండా రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలను మరింత సుందరంగా తీర్చిదిద్ది కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తయారు చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలని కోరారు. అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్ భవాని మాట్లాడుతూ కొండ్రుప్రోలు కొత్త కాలనీలో 20 ఏళ్లుగా నివాసం ఉంటున్నా అంగన్వాడి భవనం కూడా లేకపోవడాన్ని గమనించి అక్కడ కేంద్ర ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచనల మేరకు నూతన కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వత్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాజ్ పేయి జన్మదిన వేడుకలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 25 :** భారత ప్రధానిగా వాజ్ పేయ్ ఆరు సంవత్సరాల పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని బిజెపి ఏలూరు జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాదు అన్నారు. బుధవారం వాచ్ పాయ్ జన్మదినం పురస్కరించుకొని జీలుగుమిల్లి, దర్భ గూడెం గ్రామాలలో బిజెపి శ్రేణులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు భారతీయ జనతా పార్టీ దేశ ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. అందుకు ఆయనకు భారతరత్న బిరుదులు ఇవ్వడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాదు, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు జి సత్యనారాయణ, పులగం సుబ్బారెడ్డి ,సి కోటిరెడ్డి, గడ్డం రామకృష్ణ ,శివ ,సాయి ,రాము తదితరులు పాల్గొన్నారు.

# మూలకు చేరిన ట్రై సైకిల్స్

చెత్త సేకరణ ఎలా?



**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 25** : గ్రామాల పరిధిలోని చెత్తను సేకరించే ట్రై సైకిల్స్ మూలకు చేరడంతో నిరుపయోగంగా మారాయని స్థానికులు అంటున్నారు.

చెత్త నుండి సంపదను సృష్టించాలనే ధ్యేయంతో లక్షలాది రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన షెడ్లు నిరుపయోగ మారాయని స్థానికులు అంటున్నారు. కొన్ని ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగాను, మందు బాబులకు ఆలవాలంగా మారాయనే అంటున్నారు.ప్రతి పంచాయతీ పరిధిలో తడి,పొడి చెత్తను సేకరించే విధంగా ప్రభుత్వం ట్రై సైకిల్స్ లను రెండు దఫాలుగా పంపిణీ చేసిందని అంటున్నారు. చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించి ఎరువును తయారుచేసి, రైతులకు అమ్మకాలు ద్వారా సంపద సృష్టించడం ధ్యేయంగా వీటిని నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ప్రతి పంచాయతీలో ఇద్దరు స్కావెంజర్స్ కు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరి ఆరు వేల రూపాయలు గౌరవ వేతనం చెల్లిస్తున్నారని అంటున్నారు. చెత్త నుండి సంపద సృష్టించే విధంగా వీటిని ఏర్పాటు చేసిన నేటి వరకు సంపద అన్నది లేనేలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతి పంచాయతీలో లక్షలాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అయిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి చెత్త నుండి సంపద కేంద్రాలు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుని ప్రభుత్వ లక్ష్యం చేరే దిశగా ప్రయత్నించాలని పలువురు కోరుతున్నారు.

# గల్లంతయిన మత్స్యకారులు సురక్షితం

- పరామర్శించిన ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 25** :కాకినాడ పర్లోవపేటకు చెందిన ఫైబర్ బోట్ 4 మత్స్యకారులతో 24 వ తేదిన వేటకు వెళ్లి సముద్రంలో ఇంజిన్ ఆగిపోవడంతో బోట్ గల్లంతు అవ్వడంతో వాడమొదల ధనరాజు, వాడమొదలు పెంటయ్య, మల్లాడి నాని, మల్లాడి సతీష్ మత్స్యకారుల కుటుంబ సభ్యులు శాసనసభ్యులు కొండబాబుకి సమాచారం తెలియజేయగా కొండబాబు వెంటనే జిల్లా కలెక్టర్ కి ఫిషిరీస్ అధికార్లతో సమీక్షించి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు కోస్ట్ గార్డు అధికారులు గల్లంతయిన మత్యకారుల కోసం సముద్రంలో గాలించగా నేడు 25 వ తేది సాయంత్రం కోస్ట్ గార్డు అధికారులు గల్లంతయిన మత్స్యకారులను సురక్షంగా ఒడ్డుకు తీసుకురావడం జరిగగా, సమాచారం తెలుసుకున్న వెంటనే కొండబాబు కోస్ట్ గార్డ్ కార్యాలయానికి చేరుకుని గల్లంతయిన మత్స్యకారుల క్షేమమాచాలని అడిగి కోస్ట్ గార్డు అధికారులను మత్స్య శాఖ అధికారులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో కోస్ట్ గార్డ్ కాకినాడ స్టేషన్ కమాండర్ రాజేంద్రకుమార్, ఓఎన్జీసీ అధికారి లోవరాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

# సొంత వైద్యము మంచిది కాదు

- డాక్టర్ల సూచన మేరకే మందులు వాడాలి
- డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 25** : సొంత వైద్యము మంచిది కాదని డాక్టర్ల సూచన మేరకే మందులు వాడాలని ఏ డాక్టర్ దగ్గరికి వెళ్లిన ముందు ఉన్న మందులు రిపోర్ట్స్ మొత్తం అన్ని కూడా డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లి చూపించాలని మధుమేహ వ్యాధిగ్రస్తులు నడక తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు రామచంద్రపురం పాత బస్టాండ్ వద్ద సుఖీభవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న,హెల్త్ అవేర్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో 380 మంది రోగులకు పరీక్ష చేసి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యాయామం తప్పనిసరి అని మందులు క్రమ పద్ధతిలో వాడాలని చెప్పారు.అలాగే వెనుకబడిన తరగతుల వారికి నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ కల్పిస్తామన్న చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉన్న గిరి అనుపమ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది డాక్టర్ ఈశాదీపిక వైద్య సేవలు అందించారు.కార్యక్రమంలో కార్యదర్శి ఈత ప్రసాద్ కోశాధికారి నేదురు శేషగిరి కృష్ణ కొయ్య బంగారు బాబు యాగా రాంబాబు దూలిపూడి ప్రభాకర్ చంద్రరావు శ్రీనివాసరావు నాగమణి శ్రావణి నేదురు లక్ష్మి తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# నాణ్యతకు కేరాఫ్ మినిస్టర్ వైట్

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 25** : నాణ్యమైన స్వదేశీ వస్త్రాలు ఇప్పుడు మన కాకినాడలో మినిస్టర్ వైట్ షోరూములో లభ్యమవుతున్నాయని సూపర్ బజారు చైర్మన్ ప్రెసంగి ఆదినారాయణ పేర్కొన్నారు. స్వదేశీ వస్త్ర ఉత్పత్తులకు పేరెన్నికగన్న మినిస్టర్ వైట్ షోరూమ్ కాకినాడ సూపర్ బజార్ కాంప్లెక్స్ లో బుధవారం ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరసమైన ధరల్లో నాణ్యమైన ధోతీలు,షర్టులు ఒకేచోట లభించడం అదీ సూపర్ బజార్ కాంప్లెక్స్ లో ప్రారంభించడం సంతోషదాయకమన్నారు.ఈ అవకాశం కాకినాడ, పరిసర ప్రజలు వినియోగించుకోవాలన్నారు. మినిస్టర్ వైట్ ఈబీవో హెడ్ మిస్టర్ సుందర్ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల క్రిందట స్వదేశీ వస్త్రాలు జాతికి అందించాలనే ఉద్దేశ్యంతో మిస్టర్ పోతిరాజ్ ప్రారంభించిన మినిస్టర్ వైట్ షోరూములు తమిళనాడు వ్యాప్తంగా 30ఉన్నాయని వ్యాపార విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి,తణుకు లలో రెండు ఫ్రాంచైజీలు ఉండగా కాకినాడలో మూడవ షోరూమ్ ప్రారంభించామన్నారు.పలాసలో గురువారం నాలుగవ షోరూమ్ ప్రారంభమవుతుందని,త్వరలో తెలంగాణ రాష్ట్రంలో మూడు షోరూములు ప్రారంభిస్తామన్నారు. తమ ఉత్పత్తులు వివిధ రాష్ట్రాలలోని ముప్పై వేల వస్త్ర దుకాణాలకు ప్రతినిత్యం వెడుతున్నాయన్నారు.షర్టులు రూ.5వందల నుండి రూ.5వేల రూపాయల విలువ వరకూ, ధోతీలు రూ250 నుండి రూ.2500లు వరకు ధరలతో లభిస్తాయని తెలిపారు.షోరూమ్ హెడ్



గుల్లపూడి కృష్ణమూర్తి మాట్లాడుతూ కాకినాడలో నూతన ఫ్రాంచైజీ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ జహిరుద్దీన్, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాఫ్ బాల్ ఛాంపియన్ లో ఏపీకి తృతీయ స్థానం







**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 25**:జమ్ము కాశ్మీర్ రాజధాని శ్రీ నగర్ లో జరిగిన సబ్ జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో అంధ్రప్రదేశ్ జట్టు తృతీయ స్థానం సాధించినందుకు గొల్లపాలెం హైస్కూల్ హెచ్ ఎం సుశీల మణి సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ జట్టు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం స్కూల్ విద్యార్థి దున్నా రోహిత్ అద్భుత ప్రతిభ కనబరిచాడన్నారు.

జాతీయ స్థాయి లో ప్రతిభ కనబరిచిన రోహిత్ ను శిక్షణ ఇచ్చిన పీడీ జి సునీల్ కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయులు,పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొలిశెట్టి సత్యం,గ్రామ పెద్దలు అభినందించారు.

## ఎస్సై వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 25:**

ఇటీవల గంగవరం నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన బి.వెంకటేష్ ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నిడమర్తి చినబాబు, సూరంపాలెం పంచాయతీ సర్పంచ్ బల్లెం శివ దొర , మండల ఎంఆర్పిఎస్ కో కన్వీనర్ ఈదుల సత్య కొండబాబు,బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ కు సాలువ కప్పి పూల బొకేతో అభినందించారు. ఈ సందర్భంగా మండలంలో కొన్ని సమస్యలను వివరించారు. వరి కోత మిషన్లు దమ్ము ట్రాక్టర్లు తారు రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ రోడ్డును ధ్వంసం చేస్తూ ,మట్టి బెడ్లను రోడ్డుపై విడిచిపెట్టుకుంటూ వెళ్లడం వల్ల ,ఇటీవల పడుతున్న వాన చినుకులకు రోడ్డు మట్టి రోడ్లను తలపిస్తూ ఉండడం వల్ల వాహనదారులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నట్లు ఎస్సై దృష్టికి వారు తీసుకువచ్చారు .అలాగే మండల పరిధిలో నాటు సారా ను నిర్మూలించాలని కోరడం జరిగిందన్నారు. ఈ విషయమై ఎస్ఐ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# కుల వివక్షత రూపుమాపాలి



### మనుధర్మ శాస్త్ర ప్రతులు దగ్ధం చేసిన దళిత నేతలు

**కాకినాడ,పెన్ పవర్ డిసెంబర్ 25** : దేశంలో వేళ్ళునుకున్న కుల వివక్షత రూపుమాపాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కులరక్కసిని ప్రేరేపించే మనుధర్మ శాస్త్రాన్ని అంబేద్కర్ వ్యతిరేకించి వ్యర్థం చేశారని, ఈ నేపథ్యంలో మనుధర్మశాస్త్ర దగ్ధ దినోత్సవం సామాజిక న్యాయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ సాధన సమితి అధ్యక్షురాలు డాక్టర్ భానుమతి, దళిత సంఘాల నాయకులు అయితా బత్తుల రామేశ్వరరావు మాట్లాడుతూ మనుధర్మశాస్త్రం అట్టడుగు వర్గాల వారిని మరింత దిగజార్చే విధంగా ఉందని దీనిని అంబేద్కర్ ఆనాడే వ్యతిరేకించి దగ్ధం చేశారన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సిద్ధాంతపు కొండబాబు, పిట్టా వరప్రసాద్, తాడి బాబ్జి, మౌర్య, సిపిఎం నాయకులు మోర్త రాజశేఖర్, కేఎస్ శ్రీనివాస్, దువ్వ శేష బాబ్జి, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన



**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 25** :కాకినాడ జగన్నాథపురం నందు ఉన్న డీప్ వాటర్ పోర్టు, యాంకరేజ్ పోర్టు వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఉత్తర్వులు మేరకు మరియు కాకినాడ ఎస్డీపిఓ రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో,కాకినాడ ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్,ట్రాఫిక్-2 ఇన్స్పెక్టర్ డి.రామారావు కాకినాడ 1 టౌన్ లా , ఆర్డర్ ఇన్స్పెక్టర్ ఎం. .దుర్గారావు, ట్రాఫిక్-1 ఎస్సైలు అయిన పి .కిషోర్ కుమార్,బి.శంకర్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ రూల్స్ పై, సైబర్ నేరాలపై డీప్ వాటర్ పోర్టు,యాంకరేజ్ పోర్టు వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన వీడియోలు మరియు సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి,సైబర్ నేరాలు పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన తోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగుతున్న నష్టాల గురించి మరియు ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్ మైనర్ డ్రైవింగ్, అతివేగంగా వాహనాలు నడపటం, మద్యం సేవించి వాహనాలు నడపడం దానివల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి , సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో నమోదు చేయండి. మద్యం సేవించే వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు,ఆన్లైన్ మోసాలు,

ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ ,డిజిటల్ అరెస్టు,112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించారు.

# జేఎన్టీయూకేలో ప్రపంచ దేశాల జాతీయ పతాకాలు ఆవిష్కరణ.




**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 25 :**జెఎన్టియుకె ప్రాంగణంలో బుధవారం సాయంత్రం పూర్వ విద్యార్థి సుందర్ అసోసియేట్స్ ఛైర్మన్ డా. బాదం సుందరరావు సహకారంతో యూనివర్శిటీ పరిపాలనా భవనం వద్ద భిన్నత్వంలో ఏకత్వం అనే నానుడిని స్ఫూర్తిగా తీసుకుని వాక్ విత్ నేషన్స్ పేరుతో ఏర్పాటుచేసిన ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన 194 ప్రపంచ దేశాల జాతీయ పతాకాలను ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ఆజి. మురళీకృష్ణ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్రమైన స్విట్జర్లాండ్ దేశంలోని జెనీవాలో ఉన్న 194 ప్రపంచ దేశాల జాతీయ పతాకాలను ఆదర్శంగా తీసుకుని భారతదేశంలోను మరియు విశ్వవిద్యాలయాలలో తొలుతగా జెఎన్టియుకె కాకినాడ యూనివర్శిటీలో ప్రపంచ దేశాల జాతీయ జెండాలు ఏర్పాటుచేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలో మొత్తం ఐదు దేశాలలో జెనీవా, అమెరికాలోని న్యూయార్క్ దక్షిణ కొరియాలోని సియోల్, చైనాలోని షాంఘై, డొమినికన్ రిపబ్లిక్ లోని శాంటో డొమింగోలో ప్రపంచ దేశాల జాతీయ జెండాలను ఏర్పాటుచేయడం జరిగిందని, ఆరవది భారతదేశంలోని జెఎన్టియుకె కాకినాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేశామన్నారు. వసుధైక కుటుంబం అనేది దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, అన్ని దేశాల జెండాలు ఒకే చోట ఉండడం ద్వారా కలిగే అనుభూతి చెప్పలేనిదన్నారు. చాలా విశాలమైన దృక్పథం కలిగిన వారు ఈ భూమిలోని సకల జీవరాశులను అంతా ఒక కుటుంబంగా భావిస్తారని, ఆ భావనతో ఇక్కడ ప్రపంచ దేశాల జాతీయ జెండాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన 194 దేశాల జాతీయ జెండాలు అక్షర క్రమంలో ఉంటాయని, ప్రతీ జెండా స్తంభానికి క్యూఆర్ కోడ్తో కూడిన డిస్ ప్లేను ఉంచడం జరిగిందని, దీని ద్వారా ఆ దేశ జనాభా, రాజధాని, కరెన్సీ తదితర పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునన్నారు. జెఎన్టియుకె అనుబంధ కళాశాలలతో పాటు జిల్లాలోని ప్రతీ స్కూల్, ప్రతీ సంస్థ జెఎన్టియుకెను సందర్శించి ఫోటోలు తీసుకోవడాన్ని గర్వంగా భావించడంతో పాటు విజ్ఞాన %ు% పర్యాటక ప్రదేశంగా మారబోతుందన్నారు.వాక్ విత్ నేషన్స్ అనేది ప్రపంచ పౌరసత్వం యొక్క స్ఫూర్తిని ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని, ఇది పరస్పర సాంస్కృతిక అవగాహనను ప్రోత్సహిస్తూ వైవిధ్యంగా నిలుస్తుందన్నారు. ప్రపంచంలోని 194 జాతీయ జెండాలతో కూడిన ఈ ఐకానిక్ ప్రదర్శన మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని, దేశాల మధ్య సానుభూతి, కరుణ, సహకారాన్ని ప్రేరేపిస్తుందన్నారు. ఒడిస్సీ ఆఫ్ నేషన్స్ ద్వారా ప్రపంచంలోని విభిన్న సంస్కృతులు, చరిత్రలు, సాంప్రదాయాల పట్ల ప్రతీ ఒక్కరికి అవగాహనను పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యేందుకు సహకరించిన యూనివర్శిటీ అధికారులకు, సుందర్ అసోసియేట్స్ ఛైర్మన్ డా. బాదం సుందరరావు, సుధారాణి దంపతులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.సుందర్ అసోసియేట్స్ ఛైర్మన్ డా. బాదం సుందరరావు మాట్లాడుతూ ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎసీజి. మురళీకృష్ణ వాక్ విత్ నేషన్స్ అనే కాన్సెప్ట్ భారతదేశంలోనే తొలిసారిగా ప్రపంచ దేశాల జాతీయ జెండాలను ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను తీసుకువచ్చారన్నారు. పూర్వ విద్యార్థిగా ఈ ప్రాజెక్టును సొంత ఖర్చుతో చేపట్టాలని నిర్ణయించుకున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి. రమణ, ఓఎస్టి ప్రొ.డి. కోటేశ్వరరావు, ఛీఫ్ ఇంజనీర్ ప్రొ.వి. శ్రీనివాసులు, మాజీ ఉపకులపతులు ప్రొ.ఎస్. శ్రీనివాసకుమార్, ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు, ప్రొ.కె.పద్మరాజు, డైరెక్టర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టీచింగ్ %ు% నాన్ టీచింగ్ సిబ్బంది. పూర్వ విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయ సన్నిధిలో భక్తుల సందడి



వెంకన్న ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 25:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై యున్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తున్నారు. బుధవారం ఆలయ సన్నిధిలో ఏకువ జామునుండి భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజామున స్వామి వారి మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మీ హెూమం, స్వామివారి అలంకారణోత్సవం అర్చక స్వాములు ఎంతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి వసంత మండపంలో అష్టోత్రం స్వామివారి నిత్య కళ్యాణం లో భక్తులు పాల్గొన్నారు. రావులపాలెం గ్రామానికి చెందిన పడాల వీర్రెడ్డి కృష్ణవేణి దంపతులు వారి కుటుంబ సభ్యులు తో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకి 1,00,116 రూ, విరాళంగా అందజేస్తారు వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలు తో ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఉప కమిషనర్ ఎమ్మెస్ చక్రధరరావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

# ముంచంగిపుట్టు మండలంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

విశ్వమానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణమయుడు యేసు క్రీస్తు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 25.**ప్రపంచ విశ్వమానవాళికి ప్రేమ, శాంతియుతమైన జీవన మార్గాన్ని ఉపదేశించిన మహనీయుడు యేసు క్రీస్తు అని క్రైస్తవ సోదరులు క్రిస్మస్ సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని పలు క్రీస్తు సంఘాలలో, మాకవరం, బొంద్రుగూడ, దారేలా, చివుకుచింత గ్రామలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. క్రైస్తవ సంఘాలలో దేవుని సేవకులు మాట్లాడుతూ.. యేసు నడిపించిన సన్మార్గంలోనే ప్రజలు నడవాలని, శాంతి సమాధానం కలిగి జీవించాలని ఉపదేశించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమాజం లో ప్రతి ఒక్కరు ప్రేమ కలిగి జీవించలన్నారు. క్రీస్తు ప్రేమ వెలకట్టలేనిదని, లోక పాపముల నుండి ప్రజలను విడిపించుటకు ఏసుక్రీస్తు ఈ లోకంలో వచ్చాడని అన్నారు. క్రీస్తు శక పురుషుడని, క్రీస్తు పుట్టుకతో క్రీస్తుపూర్వం క్రీస్తుశకంగా పిలువబడుతుంది అన్నారు. చివుకుచింత క్రిస్మస్ వేడుకల్లో టిడిపి నేత పాండురంగ స్వామి మాట్లాడుతూ.. క్రిస్టియన్ అనేది ఒక మతం కాదని ఒక మార్గమని, ప్రపంచంలో కులమతాలు సంబంధం లేకుండా చేసుకునే పండగలో క్రిస్మస్ ఒకటి అన్నారు. సంఘాలలో క్రిస్టమస్ గీతాలతో యువత సందడి చేశారు. క్రిస్మస్ వేడుకను పురస్కరించుకుని వృద్ధులకు వస్త్రములను, చిన్నారులను బహుమతులను అందజేశారు. ఈ నేపథ్యంలోనే పలు సంఘాలలో కేక్ కటింగ్ చేసి క్రైస్తవ సోదరులు సంబరాలు చేసుకున్నారు.





## గ్రామ గ్రామాన ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 25:** మండల పరిధిలోని చర్చిల్లో సోమవారం క్రిస్మస్ ఆరాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామగ్రామాన ఉన్న చర్చిలను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. సంఘకాపరుల ఆధ్వర్యంలో క్రైస్తవులు, యేసు ప్రభువు భక్తులు, ప్రజాప్రతనిధులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చిన్నారులు కొరియోగ్రఫీ, క్రిస్మస్ తాతల వేషధారణలో తిరుగాడుతూ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టారు. ఒకరి కొకరు కరచాలనం చేసుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చర్చిల్లో అందంగా అలంకరించి, ఏర్పాటుచేసిన క్రిస్మస్ ట్రీలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలుచర్చిల్లో ఏసుపభువు పుట్టుకను వివరించే చిత్రపటాలు ఆకర్షణీయంగా రూపొందించి, ప్రదర్శించారు. మానవులకు పాపపరిహారం చేసి, రక్షించేందుకే బాల ఏసుగా పశువులపాకలో జన్మించాడని క్రైస్తవుల విశ్వాసం. కరపలోని ఫెయిత్గాస్పెల్ చర్చిలో బిషప్ డాక్టర్ కె. అబ్రహంసామ్యూల్, శాంతిబాప్టిస్ట చర్చిలో పాస్టర్ డి.జయప్రకాష్, చర్చి ఆఫ్ క్రైస్ట్ పాస్టర్ డాక్టర్ పి.సామ్యూల్రాజుల ఆధ్వర్యంలో ప్రార్ధనలు చేసి, యేసు సందేశం వినిపించారు. గ్రామసర్పంచ్ సాదే ఆశాజ్యోతి, సాచే లోహిదాస్కుమార్లు ప్రార్థనలుచేసి, పేదలకు దుస్తులు పంపిణీచేశారు. ఏసు ప్రభువు భక్తులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. చిన్నారులు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. పేదలకు, వితంతువులకు బిషన్ అబ్రహాం సామ్యూలు పండ్లు, దుస్తులు పంపిణీచేశారు. గొర్రిపూడిలోని జీసస్ ప్రేయర్ టవర్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ జి.జాన్ ప్రసాద్ యేసు: సందేశాన్ని వినిపించారు. యండమూరు గాస్పెల్ బాప్టిస్ట్ వర్చిలో రెవరెండ్ ఐ.జాన్ సూర్యప్రకాష్ అద్వర్యంలో ప్రత్యేకప్రార్థనలు నిర్వహించి, ఏసుప్రభువు సందేశం వినిపించారు. ఈసందర్భంగా పేదమహిళలకు చీరలు పంపిణీచేశారు.ద

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 25:** క్రిస్మస్ వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండలంలో పలు చర్చ్ లు విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా గంగవరం లోని రిలాక్స్ సెంటర్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో దైవ సన్నిధి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సంతోష్ ప్రసంగించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా దైవ సన్నిధి మినిస్ట్రీస్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు సందేశాలను, ఆయన పడిన బాధలను వివరించారు. సమస్త జనులు ఉండాలని ప్రార్థనలు బట్టలు, క్రిస్మస్ కానుకలుఅందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ జి ప్రసాద్, ఎం బాబురావు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 25 :** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రార్థనా మందిరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతీ ఇంటి వద్ద క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసి భక్తితో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కరుణ , ప్రేమ, దాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని హితబోధ చేశారు. అనంతరం క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని మత పెద్దలు వివరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు గీతాలతో పిల్లలు ప్రదర్శించిన పలు సాంస్కృత కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## 28న గంగవరంలో జాబ్ మేళా-ఎంపీడీఓ రామకృష్ణ



**గంగవరం,పెన్ పవర్, డిసెంబర్ 25:**రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడాప్ సంయుక్త ఆధ్వర్యం లో ఈనెల 28 న గంగవరం లో జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ పి జి రామకృష్ణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకూ నిర్వహించే ఈ జాబ్మేళాలో అపోలో ఫార్మసీ, ఎన్ఎస్ ఇన్స్టుమెంట్స్, మోహన్ స్పీ ఇంటెక్ కంపెనీలు పాల్గొంటాయన్నా రు.18-35 ఏళ్ల మధ్య వయసు ఉండి ఇంటర్ ఆపై విద్యార్హతలున్న నిరుద్యోగ యువతీ యువకులు పాన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్ల జెరాక్స్ కాపీలతో హాజరుకావాలని ఆయన సూచించారు. ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకూ జీతం ఉంటుందన్నారు. ఈ అవకా శాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

# యేసుక్రీస్తు జన్మదినంతో కళకళలాడిన క్రైస్తవ మందిరాలు





**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 25:-** నజరేయుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన, గడపగడపలో, ప్రతి చర్చిలో క్రిస్మస్ పర్వదినాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. 2 వేల ఏళ్ల క్రితం బెత్లహేమ్ లో డిసెంబర్ 24న నడిరేయి పశువుల పాకలో మేరీ గర్భమున జన్మించిన యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా డిసెంబర్ 25న ఉత్సాహ భరిత వాతావరణం లో జరుపుకునే పర్వదినం క్రిస్మస్. క్రిస్మస్ సర్వమానవాళికి పర్వదినం. ఈ పర్వదినం ఆర్భాటం కాదు క్రైస్తవ విశ్వాసం. సాక్ష్యం, ప్రేమ, ఐక్యత, ప్రార్థనా శక్తిని వృద్ధి చేసే మంచి తరుణం. క్రిస్మస్ అంటే యేసుక్రీస్తు ఆరాధన. యేసుక్రీస్తు మాదిరిగా నడుచుకోవడం, జీవించడం అని అర్థం. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చింతపల్లి మండలంలోని వివిధ చర్చిలలో ఆయా చర్చి ల నిర్వాహకులు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ లు మాట్లాడుతూ యేసుక్రీస్తు జన్మ విశిష్టతను వివరించారు. 2 వేల ఏళ్ల క్రితం రోమన్ సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్న అగస్టా సిజర్ అనే అనే చక్రవర్తి రాజ్యంలో ఎంతమంది ప్రజలు ఉన్నారో లెక్క వేయాలనుకున్నాడని అందుకు వీలుగా ప్రజలందరూ డిసెంబర్ 25 లోగా తమ తమ స్వగ్రామాలకు వెళ్లాలని ఆజ్ఞాపించాడన్నారు. నజరేతు అనే పట్టణంలో మేరీ, జోసేఫ్ అనేవారు నివసిస్తూ ఉండేవారన్నారు. అప్పటికే మేరీకి జోసెఫ్ తో వివాహం నిచ్చయమైందన్నారు. ఈ సమయంలో మేరీకి గాబ్రియల్ అనే దేవదూత కలలో కనిపించి నువ్వు కన్యగానే గర్భవతి అవుతావని ఒక కుమారునికి జన్మనిస్తావని అతనికి ఏసు అని నామకరణం చేయమని చెప్పి ఆ దేవదూత మాయమవుతాడన్నారు. ఆ తరువాత మేరీ గర్భవతి అవుతుందనీ గర్భవతి అన్న విషయం తెలుసుకున్న జోసెఫ్ ఆమెను వివాహం చేసుకోకూడదని భావించగా ఒక రోజు జోసెఫ్ కు కలలో దేవదూత కనిపించి మేరీని విడిచి పెట్టవద్దని ఆమె దేవుని వరం వలన గర్భవతి అయిందని, ఆమెకు పుట్టే బిడ్డ దేవుని కుమారుడనీ, తనను నమ్మిన ప్రజలందరినీ వారి పాపాల నుండి కాపాడే లోక రక్షకుడు అవుతాడని దేవదూత అతనికి చెప్పి అదృశ్యం అయ్యాడన్నారు. తరువాత జోసెఫ్ మేరీని వివాహం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో రాజాజ్ఞను శిరసావహిస్తూ జోసెఫ్ తన స్వగ్రామమైన బెత్లహేమ్ కు బయలుదేరుతాడన్నారు. స్వగ్రామం చేరుకునేసరికి అక్కడ వారికి వసతి సౌకర్యం లేకపోవడంతో ఒక సత్రపు యజమాని వారిని తన పశువుల సత్రంలో ఉండేందుకు అవకాశం కల్పిస్తాడన్నారు. ఈ విధంగా సత్రంలోనే ఉంటూ గర్భవతి అయిన మేరీ శిశువుకు జన్మనిస్తుంది అన్నారు ఆ రాత్రి బెత్లహేమ్ లోని పొలాల్లో పశువుల కాపరులు తమ గొర్రెలను కాపలా కాస్తుండగా, ఓ దేవదూత వారి ముందు ప్రత్యక్షమై వారికి ఒక సంతోషకరమైన శుభవార్త చెప్పాడన్నారు. బెత్లహేమ్ లోని పశువుల పాకలో లోక రక్షకుడు జన్మించాడని ఆయనే అందరికీ ప్రభువు అని, ఆ శిశువు పొత్తిగుడ్డలలో చుట్టబడి పశువుల తొట్టెలో ఉంటాడని ఇదే మీకు గుర్తు అతడే లోకరక్షకుడని చెప్పి అదృశ్యం కావడంతో పశువుల కాపరులు హుటాహుటిన వెళ్లి పశువుల పాకలో శిశువును, మేరీ జోసెఫ్ లను చూసి మిగిలిన వారందరికీ వారు దేవదూత చెప్పింది, వారు చూసింది ప్రజలందరికీ తెలియజేయడంతో నాటినుండి ప్రతి ఏటా డిసెంబర్ 24న అర్ధరాత్రి యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మరుసటి రోజైన డిసెంబర్ 25న క్రైస్తవులంతా ఏసుక్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్ పర్వదినం గా ఘనంగా నిర్వహించు కుంటున్నారని ఈ సందర్భంగా చర్చి కాపరులు చింతపల్లి లో పి ఆర్ డేవిడ్, సాడిపేటలో ఇమ్మానుయేల్ స్తుతి ఆరాధన ప్రార్థనా మందిరంలో కాలేబు, అంతర్ల నిస్సి ప్రార్థనా మందిరంలో జాన్ బాబు (వీరబాబు), ఊబ పొలం గ్రామంలో ప్రార్థనా మందిరం వద్ద రాజు యేసు వరరావు లు వివరించారు.

# పీసా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

అంజలి శనివారం సర్పంచ్ రాజుబాబు



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 25: –** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో పీసా దినోత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మండలంలోని అంజలి శనివారం పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజుబాబు ఆధ్వర్యంలో పీసా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పీసా చట్టం అమలుకు ప్రజల సహకారం అవసరమని, ఈ చట్టంతో గ్రామసభలు బలోపేతం అవుతాయన్నారు. గ్రామ సభల ఆమోదంతోనే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి గిరిజనుడిపై ఉందని, పీసా చట్టం ద్వారా గ్రామసభలను నిర్వహించుకుని, దాని ఆమోదంతోనే ప్రకృతి వనరులు, సహజ సిద్ధమైన అడవుల సంరక్షణ వంటి వాటిని పరిరక్షించుకో గలిగే అవకాశం ఉందన్నారు. గిరి గ్రామాలకు విద్యా, వైద్యం, త్రాగునీటి సౌకర్యంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనను గ్రామసభల ఆమోదంతోనే అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోగలమన్నారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పీసా చట్టంతో పరిరక్షించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్య సింహ

- శ్రీ విష్ణు పురాణ కలశ యాత్ర ర్యాలీ
- నిర్మలమైన మనసుతో చేసే ప్రతి కార్యానికి
- దైవం ఆశీస్సులు ఉంటాయి కార్పొరేటర్ గల్లా చిన్నా





**ములగాడ, పెన్ పవర్, డిసెంబర్ 25** :జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 63 వ వార్డు లో స్టాండింగ్ కమిటీ మెంబర్, వార్డ్ కార్పొరేటర్ గల్లా చిన్నా బుధవారం వార్డులో పర్యటించారు. వివిధ గ్రామాల్లో జరిగిన పూజా కార్యక్రమాలలో ఆయ న పాల్గొన్నారు. క్రాంతి నగర్ గ్రామంలో ఐదు రోజులు జరుగు విష్ణు పురాణ కథ ర్యాలీలో ఆయన మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే గణ బాబు తనయుడు మౌర్య సింహతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవులు పవిత్ర పం డగ క్రిస్మస్ వేడుకల్లో జయేంద్ర కాలనీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. క్రిస్ట్ రివైవల్ చర్చ్ పాస్టర్ మహేష్ ఆయన సేవకు గుర్తింపు గాను పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువతో చిరు సత్కరించారు. అనంతరం గల్లా చిన్న మాట్లాడుతూ నిర్మలమైన మనసుతో చేసే ప్రతి కార్యానికి దైవం ఆశీస్సులు ఉంటా యని నేడు నా పర్యటనలో హిందూ, క్రిస్టియన్లు నిర్వహిం చిన కార్యక్రమంలో పాల్గొనడంతో మానసిక స్తర్యాన్నినింపిందని ఆయన అన్నా రు. క్రైస్త వులు అత్యంత పవిత్ర రోజుగా క్రీస్తు జన్మదిన వేడుకలను ప్రపంచవ్యాప్తంగా ఘనం గా జరుగు తున్నాయని అందులో నేను భాగ స్వామ్యం అవ్వడం సంతోషకరమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, గుడెల కృష్ణ, నరీన్ ,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆడారి ఆనంద్ కుమార్ కి బి.జె.పి కండువా కప్పి పార్టీలోకి

ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం డిసెంబర్ 25 :** విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ వైసీపీకి రాజీనామా చేసి బుధవారం రాజమండ్రి బిజెపి కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షు రాలు పూరందేశ్వరి సమక్షంలో విజయవాడలో బిజెపి పండుగ కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆడారి ఆనం ద్ కుమార్ కి బిజెపి కండువా కప్పి ఆహ్వానించా రు.ఆయనతో పాటు ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిలా రామకుమా రి, 12 మంది విశాఖ డైరీ డైరెక్టర్లు బి.జె పి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి విశాఖ నుంచి ఉత్తర నియోజ కవర్గం శాసనస భ్యులు విష్ణుకుమార్ రాజు, జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, పి.వి.ఎన్ మాధవ్, పలువు రు బిజెపి శ్రేణులు కూడా హాజ రయ్యారు.

# సంకల్ప రధం తో ప్రచారం



- క్షేత్ర స్థాయిలో మాదక ద్రవ్యాల నియంత్రణ
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**విజయనగరం క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, డిసెంబర్ 25 :** మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను యువ తకు వివరించి, వారిని మాదక ద్రవ్యాల అలవా టుకు దూరం చేసేందుకు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'సంకల్ప రధం'తో ప్రచారం చేపడుతున్నట్లుగా జిలా ఎస్పీ వకుల్ జిందల్ డిసెంబరు 25న తెలిపారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - యువతతోపాటు డ్రగ్స్ కు అలవాటు పడిన వ్యక్తులు, ప్రజలకు 'సంకల్పం' కార్యక్రమాన్ని మరింత చేరువ చేసి, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంకల్పించి ప్రత్యేకంగా 'సంక ల్ప రధం' ను రూపొందించి, రాష్ట్ర హెరింశా ఖామాత్యులు చేతులు మీదుగా ఇటీవల ప్రారం భించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సంకల్ప రధంతో ప్రజల్లో మరింత చైతన్యం తీసుకొని వచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా రోజూ ఒక మండ లాన్ని సందర్శించి, స్థానిక పోలీసు స్టేషను అధి కారి మరియు సిబ్బంది సహకారంతో ఉదయం కళాశాలల్లో వాహనాన్ని నిలిపి, విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివ రించనున్నామన్నారు. అదే విధంగా సాయంత్రం సమయాల్లో అదే మండలంలోని ముఖ్య ప్రాం తంలో వాహనాన్ని నిలిపి, ప్రజలకు, యువతకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థా లను వివరిస్తూ వారిలో చైతన్యం నింపుతామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక షెడ్యూలును రూపొందించి, ఏ తేదీన, ఏ మండలానికి సంకల్ప రథం చేరుకుం టుందన్న విషయాన్ని సంబంధిత అధికారులకు ముందుగా సమాచారం అందించడం జరిగింద న్నారు. షెడ్యూలు ప్రకారం స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతీ రోజూ ఒక మండ లంలోని ఒక కళాశాల, ముఖ్య కూడలిలో వాహ నాన్ని నిలిపి, మాదక ద్రవ్యాల వలన కలిగే దు ష్ప్రభావాలను వీడియోలు ప్రదర్శించి, వివరిం చనున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. జనవరి మాసాంతరానికి జిల్లాలోని అన్ని మండలాలను సంకల్ప రథం సందర్శించే విధంగా షెడ్యూలు రూపొందించామని, సంకల్ప రథంతో వీడియో లను ప్రదర్శించి, ప్రజలు, యువతకు రహదారి భద్రత, మహిళల భద్రత, సైబరు మోసాలు పట్ల అవగాహన కల్పించి, వారిని చైతన్యపర్చును న్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఎప్రశాంతయుతంగా క్రిస్టమస్ వేడుకలు,యేసు క్రీస్తు జననం సందర్భంగా జిల్లాలో నిర్వహించే క్రిస్టమస్ వేడుకల్లో ఎటువంటి అల్లర్లు, మతపర మైన తగాదాలు జరగకుండా ప్రశాంతంగా ముగి సాయని, ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా చర్చిల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టా మని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలోని క్రిస్టియన్ సోదరులు ప్రార్ధనలు నిర్వహించే చర్చి ల వద్ద బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేపట్టడం తోపాటు, సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది పెట్రోలింగు నిర్వహించారు. క్రిస్టియన్ సోదరులు చర్చిల్లో ప్రార్ధనలు నిర్వహిస్తూ, మత సామరస్యాన్ని పాటిస్తూ,మతాలకు అతీతంగా హిందూ - క్రిస్టియన్ సోదరులు ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. సంబంధిత డి.ఎ స్పీ.లు, సిఐలు, ఎస్ఐలు భద్రత ఏర్పాట్లును ప ర్యవేక్షించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలి పారు.






# గ్రేస్ ఆఫ్ గాడ్ సంఘంలో క్రిస్మస్ వేడుకలు





**పద్మనాభం, పెన్ పవర్, డిసెంబర్ 25 :**సబ్బవరం గ్రేస్ ఆఫ్ గాడ్ సంఘం వారి ఆధ్వ ర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు బ్రదర్ స్టీవెన్ ఘనంగా నిర్వహించారు, క్రిస్మస్ వేడుక లలో చిన్న పిల్లలు యువత,క్రిస్మస్ తాత వేషధా రణలో నృత్యాలును ప్రదర్శించి, సంగతులు, చూపరులు, అందరి అభిమానాన్ని పొందారు, వేడుకలలో సంఘ సభ్యులు యువత అత్యంత ఉత్సాహంతో పాల్గొని క్రిస్మస్ సంబరాలు నిర్వ

అనంతరం సత్యానంద్ బ్రదర్ స్టీవెన్ సిస్టర్ సత్య వేడుకలో సంఘ సభ్యులకు వీక్షకులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. వృద్ధులకు అనాధలకు చీరలు పంపిణీ చేశారు,

గ్రేస్ ఆఫ్ గాడ్ సంఘ కాపరి రేవ. పి విజయ్ కుమార్ క్రిస్మస్ దైవ సందేశం అందించారు.

# పేసా చట్టం విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి








**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 25:** షెడ్యూల్ ఏరియాలో ఉన్న సహజ సంపదను పరిరక్షించుకోవడానికి పేసా చట్టం ఎంతో దోహదపడుతుందని రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని గ్రామ సచివాలయాలలో ప్రత్యేక పేస గ్రామసభలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మంగళవారం రింతాడా పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ఆధ్వర్యంలో పేసా దినోత్సవ వేడుకలు, గ్రామసభ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పేసా చట్టం యొక్క విశిష్టతను గురించి వివరించారు. ఐదవ షెడ్యూల్ గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు పేసా చట్టం శ్రీరామరక్ష లాంటిది అని అభివర్ణించారు. నేడు గిరిజనులు అడవుల్లో ఎంతో స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నారంటే కారణం పేసా చట్టం అని అన్నారు. ఐదవ షెడ్యూల్ ఏరియాలో గిరిజన ప్రాంతంలో ఉన్న భూగర్భ గనులు, ఇతర సహజ సంపదను పరిరక్షించడానికి ఈ చట్టం ఎంతో దోహదపడుతుంది అని సూచించారు. 1/70 చట్టం మొదలగు ప్రత్యేక చట్టాల వల్ల గిరిజన ప్రాంతంలో ఉన్న సహజ వనరులను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవటానికి మనకు సువర్ణ అవకాశం కలిగిందని తెలిపారు. మన గిరిజన ప్రాంతంలో లభ్యమయ్యే బాక్సైట్ లెటరైట్ మొదలగు మైనింగ్ వనరులు అన్యాక్రాంతం కాకుండా ఈ చట్టం పరిరక్షిస్తుందని సూచించారు. ఈ ప్రాంతంలో మత్తు పదార్థాల విక్రయం, మత్తు పదార్థాల వాడకం నిషేధంపై ఈ చట్టం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది అని వివరించారు. అలాగే చట్టం ద్వారా మన గిరిజన సంప్రదాయాలు సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని సూచించారు. అలాగే జనవరి మూడో తారీకు నుంచి ఏడో తారీఖులో ఏర్పాటు చేసే ప్రత్యేక పేసా చట్టం గ్రామసభలను పంచాయితీ యువతీ యువకులందరూ పాల్గొని అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ అరుణ్ కుమార్ తో పాటు వీఆర్వో రామకృష్ణ, వైసిపి నాయకులు బొబ్బిలి వెంకటరావు, సిపిఐ నాయకులు సత్తిబాబు, వార్డు సభ్యులు జి.పాల్స్, జిసిసి సేల్స్ మెన్ కె.ఖగపతి, సచివాలయం సిబ్బంది, వెలుగు డ్వాక్రా సంఘాలు,ఎఎన్ఎం లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి వరల్డ్ స్కూల్లో క్రిస్మస్ సంబరాలు







**గాజువాక:పెన్ పవర్,డిసెంబర్ 25**

సృష్టి వరల్డ్ స్కూల్లో క్రిస్మస్ పండుగను విద్యార్థులంతా అత్యంత ఆనందోత్సాహాలతో ఎంతో ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా జీసస్ క్రైస్ట్ జననం గురించి ఒక నాటిక , క్రిస్మస్ విశిష్టతను శాంటా క్లాస్ తెలిపే మరొకనాటిక విద్యార్థులు ప్రదర్శించారు.

జీసస్ జనన విశేషాలను తెలిపే మోడల్( పసుల పాక )తయారుచేసి విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు వివరించారు. 500 మందికి పైగా విద్యార్థులు వివిధ రకాల పాటలు, నాట్యాలు, నాటికలు మొదలగు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి క్రిస్మస్ పండుగను చాలా ఘనంగా నిర్వహించారు.

పాఠశాల డైరెక్టర్ పి. సుశీల రాణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేఘనా కంభం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులందరికీ క్రిస్మస్ యొక్క విశిష్టత, ముఖ్య ఉద్దేశం వివరించారు. విద్యార్థులకి తల్లిదండ్రులకి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేదలకు "ఇప్కో" నిత్యావసర సరుకులు



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 25:** ఇప్కో సంస్థ సౌజన్యంతో అనకాపల్లి డివిజన్ ఆర్గనైజింగ్ పిడి శ్రీనివాస్, నర్సీపట్నం డి పి యం ఎం వెంకట్ అలాగే మండల ఎగ్జిక్యూటివ్ రాజు బుధవారం మండలానికి చెందిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుమర్ల సూరిబాబు ఆధ్వర్యంలో 55 నిరుపేద కుటుంబాలకు మండలంలోని బూదరాళ్లలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతి నిధులు మాట్లాడుతూ– ఇంకా ఎవరైనా మండల పరిధిలో గ్రూపులుగా ఏర్పడితే తప్పకుండా వారికి కూడా ఈ నిత్యవసర సరుకులు అందించడం జరుగుతుందన్నారు. తమను 7569006271 సెల్ నెంబర్ ను సంప్రదించాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక పెద్దలు నర్సి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు మరింత వేగవంతం చెయ్యండి...!

- మండల టిడిపి నేతలతో టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 25:**
నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు మరింత వేగవంతం చేయడానికి మండల స్థాయి నేతలంతా ప్రత్యేక చొరవ చూపించాలని టిడిపి నేత, టూరిజం రాష్ట్ర డైరెక్టర్ కిల్లో రమేష్ నాయుడు అభిప్రాయపడ్డారు. బుధవారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన మండల టిడిపి నేతలు గొరిసింగి సత్యనారాయణ, పొటుకూరి సన్యాసిరావు తదితరులతో మాట్లాడారు. ప్రస్తుతానికి పాడేరు నియోజకవర్గంలో కొయ్యూరు మండలంలోనే పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం ఆశాజనకంగా ఉందని అన్నారు. అయితే పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు అన్ని మండలాల్లో మండల స్థాయి నేతలంతా పంచాయతీల వారీగా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మొట్టడం వలసయ్యదొర, తదితర నేతలు పాల్గొన్నారు.

## మండలంలో ఆధ్యాత్మికంగా "క్రిస్మస్" సంబరాలు



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 25:** బుధవారం మండల కేంద్రంతో పాటు, మండల నలుమూలల గ్రామాల్లో క్రిస్మస్ సంబరాలు ఆధ్యాత్మికంగా సాగాయి. మండల కేంద్రంలోని యునైటెడ్, క్రైస్ట్, పెంతుకోస్తు, ఫిలదెల్ఫియా, ఒలివల తదితర క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో వేడుకలను ఆడంబరంగా నిర్వహించారు. రాజేంద్రపాలెం యునైటెడ్ చర్చిలో దైవ సేవకురాలు అంకిరెడ్డి సీయోను కుమారి నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన నాటికలు చూపరులను ఆకట్టుకున్నాయి. అలాగే గదబపాలెం పంచాయితీ, మల్లవరంలో పాస్టరు నూకరాజు, సంఘ పెద్దలు రాంబాబు, బాలరాజు, ఎంపీటీసీ బిడిజన అప్పారావు, సంఘ సభ్యులైన ఉపాధ్యాయులు రామరాజు, మల్లయ్య, మహేష్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు టి.మల్లేష్ నేతృత్వంలో పలువురికి రగ్గులు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని డౌనూరు, శరభన్నపాలెం, యు.చీడిపాలెం, రావణాపల్లి, మంప, రేవళ్ళ, దొడ్డవరం, కంటారం, చిట్టింపాడు, సింగవరం తదితర గ్రామాల్లో క్రైస్తవ చర్చిలు ప్రత్యేక ప్రార్థనలతో ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి.

## ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి వేడుకలు..



**పరవాడ ( పెన్ పవర్ )డిసెంబర్ 25:** స్వర్గీయ మాజీ ప్రధాని ,భారత రత్న అటల్ బిహారీ వాజపేయి శతజయంతి వేడుకలు బుధవారం స్థానిక బిజెపి నాయకులు కూ%శీ%ద్రపు సోము నాయుడు అద్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా సోము నాయుడు మాట్లాడుతూ బారత దేశ ఔన్నత్యాన్ని కాపాడుతూ దేశానికి వాజ్పేయి చేసిన సేవలు కొనియాడారు. ఈకార్యక్రమంలో పాల సంఘం మాజీ అధ్యక్షులు కూ%శీ%ద్రపు చినబాబు, చెరువు ఆయకట్టు సంఘం డైరెక్టర్ పైల జగన్నాథరావు, గొర్లె శ్రీనుబాబు, బండారు అజయ్ కుమార్, లాలం సురేష్, బండారు కోటి, అక్కు నాయుడు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుపాంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**కురుపాం : పెన్ పవర్ , డిసెంబరు – 25 ,**పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం రావాడ రోడ్డు సమీపంలో ఉన్న గుడ్ సమారిటన్ లూథర్ న్ చర్చిలో పాస్టర్ రెవరెండ్. డి. రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు.

ఏసు క్రీస్తు జన్మదినోత్సవ ప్రాముఖ్యత ను క్రైస్తవ సహోదరి, సహోదరులకు వాక్య సందేశాన్ని అందజేసిన పాస్టర్ రాజు.

క్రిస్మస్ పండగ సందర్భంగా అధిక సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు చర్చి కి వచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ ఐ షణ్ముఖరావు క్రైస్తవ సహోదరి, సహోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రిస్మస్ పండగ అంటే చాలా ప్రత్యేకమైనది. ఏసు క్రీస్తు ప్రపంచ యావత్ ప్రజానీకానికి ఆదర్శప్రాయుడు అన్నారు. ప్రతిఒక్కరికి శాంతి, సంతోషం కలగజేయాలన్నారు. అనంతరం పాస్టర్ రాజు, సంఘ పెద్దలతో కేక్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు డి రాజారత్నం, డి ప్రదీప్, డి జయకుమార్, కోట సుందర్ సుదర్శన్, డి జాన్, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ వి నగర్ యుసిఎం చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్వి నగర్ లోని యు సి ఎం ప్రార్థన మందిరంలో దైవజనులు రెవరెండ్ వి పద్మాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దైవజనులు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. పాపులను రక్షించడానికి ప్రభువు యేసుక్రీస్తు మానవ రూపంలో జన్మించారని తెలిపారు. ప్రభు ఏసుక్రీస్తు అనుసరించిన ప్రేమ, జాలి, కరుణ, క్షమాగుణం మనం కూడా కలిగి ఉండాలని తెలిపారు. క్రిస్మస్ అనగా క్రీస్తును ఆరాధించటం అని, ప్రేమకు త్యాగానికి ప్రతిక అయినా ఏసుక్రీస్తు ఈ భూమి మీద మీద జన్మించిన శుభ తరుణమే క్రిస్మస్ పండగ అని, ఈ పర్వదినాన ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులంతా ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభువును ఆరాధిస్తూ ఉంటారని తెలిపారు. ఈ క్రిస్మస్ పండగలో పలువురు దాతలు వృద్ధులకు వితంతువులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి క్రైస్తవ జనగం, స్థానిక క్రైస్తవులు, ఇతర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెసాచట్టం గురించి తెలిసిన వారు పెసా కమిటీలో ఉండాలి :ఆదివాసీ జెఏసి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ డిసెంబర్ 25:**పెసాచట్టం గురించి తెలిసిన వారు పెసా కమిటీలో ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు అభిప్రాయం వ్యక్తం చేసారు.జికె వీధి పంచాయతీ సచివాలయంలో సర్పంచ్ సుభద్ర అధ్యక్షతన 24వ తేదీన జరిగిన పెసా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాజబాబు మాట్లాడుతూ చట్టం తెలియని వారు చట్ట సభలకు వెళ్ళడం వల్లనే భారత రాజ్యాంగం అమలు కావడం లేదని,చట్టమంటే ఏంటో తెలియని వారు చట్ట సభలకు వెళ్ళడం వల్ల భారత జాతికి తీవ్ర నష్టం జరుగుతోందని,ఆదివాసీలకు రాజ్యాంగంలో 5,6 వ షెడ్యూల్డ్ ఉన్నవన్న విషయం చాలామంది ఆదివాసీ ప్రజాప్రతినిధులకు తెలియకపోవడం బాధాకరం.ప్రజాప్రతినిధులే కాకుండా ప్రజలు కూడా చట్టాలు గురించి తెలుసుకోవాలని,షెడ్యూల్డ్ ప్రాంతంలో పనిచేసే అధికారులు,అనాధికారులు ఆదివాసీ చట్టాలపై ప్రత్యేక శిక్షణ పొందాలని,షెడ్యూల్డ్ ప్రాంతంలో,నాన్ షెడ్యూల్డ్ ప్రాంతంలో చట్టాలు వేరుగా ఉంటాయని,షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పని చేసే అధికారులు,అనాధికారులు ఆదివాసీ చట్టాలను అమలు చేయడంలో విఫలమౌతున్నారని,గత కొన్నేళ్లుగా ఆదివాసి జెఏసి ఆదివాసీ చట్టాలు అమలు చేయాలని కొట్లాడుతుందని,అసలు ఆదివాసీ జెఏసి లేకపోతే ఈ ప్రాంతంలో మరింత నష్టం జరిగేదని,త్వరలో జరగబోయే పెసా కమిటీలకు చట్టం తెలిసిన వారిని నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రీమెల రాజేశ్వరి,అంపురంగి బుజ్జిబాబు,ఆదివాసీ జెఏసి మండల కన్వీనర్ కొర్ర బలరాం,సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యుడు రీమెల పాలు,సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షుడు లకే రామచంద్రుడు,తెదేపా మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్,ఈఓపిఆర్డీ పాపారావు,సచివాలయం సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ కార్యనిర్వహకుడు గొలగాని అప్పలరాజు




**గాజువాక:పెన్ పవర్,డిసెంబర్ 25:**విశాఖ జిల్లా దక్షిణ నియోజకవర్గం ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని స్వచ్ఛంద సంస్థ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్టేట్ చైర్మన్ బల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఎంవీఎల్ నాగేశ్వరరావు హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా జిల్లా న్యాయవాది వినియోగదారుల విభాగం తనుజా రెడ్డి, లీగల్ మెట్రాలజీ విభాగం రామారావు, ఫుడ్ కంట్రోలర్ విభాగం నందాజ్ పాల్గొన్నారు. స్టేట్ చైర్మన్ బల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్థాపించి నేటికీ 11 సంవత్సరాలు గడిచాయని 13 రాష్ట్రాలలో వినియోగదారులకు సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు స్వచ్ఛంద సేవకులను తమ కార్యచరణలో భాగస్వామ్యం అయ్యారని గాజువాక నియోజకవర్గం నుంచి గొలగాని అప్పలరాజు విశాఖ జిల్లా సెక్రటరీగా బాధ్యతలు న్యాయమూర్తి తనిజా రెడ్డి చేతుల మీదగా గుర్తింపు కార్డుని అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం గొలగాని అప్పలరాజు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో ఇప్పటికే తమ సేవలు కొనసాగిస్తున్నామని వినియోగదారులకు కూడా తమ వంతు లాభాపేక్ష ఆలోచన లేకుండా సమాజ శ్రేయస్సుకు స్వచ్ఛంద సంఘం అభివృద్ధికి తోడ్పడతానని ఆయన అన్నారు.

## విద్యుత్ చార్జీలపై వైసీపీ పోరుబాట

పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 25:** విద్యుత్ చార్జీలపై వైసీపీ పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు జి మాడుగుల మండలంలో వైసిపి నాయకులతో కలిసి పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారానికి ప్రజల ముందు ఊరు వాడ డప్పు వేసుకొని విద్యుత్ ఛార్జీలు ఎట్టి పరిస్థితుల్లో పెంచబోమని, అవసరం ఉంటే తగ్గిస్తామని చెప్పి ఇప్పుడు ప్రజలకు విద్యుత్ చార్జీల భారం మోపుతున్నారని, అందుకు నిరసనగా ఈ నెల 27వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలు తరపున ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టి పాడేరు మండల కేంద్రంలో విద్యుత్ కార్యాలయంలో ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ చార్జీలు తగ్గించాలని అధికారులకు వినతిపత్రం అందజేయను ఉన్నారని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల అధ్యక్షులు మత్యకొండం నాయుడు, సర్పంచ్ కిముడు రాంబాబు, నాయకులు పండన్న, వెంకటరమణ బొండ సింహాచలం బాలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సోషల్ వార్...





**నెల్లూరు, డిసెంబర్ 25, పెన్ పవర్:** ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కు కాలం చెల్లింది. ఇప్పుడంతా డిజిటల్ మీడియా ప్రభావం నడుస్తోంది. సోషల్ మీడియా రాజ్యమేలుతోంది. దీంతో అన్ని పార్టీలు దానిపైనే ఆధారపడుతున్నాయి.వైసీపీకి అతి పెద్ద అండ సోషల్ మీడియా విభాగం.ఆ పార్టీ ఆవిర్భావం నుంచి సోషల్ మీడియా వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చింది. జగన్ తో పాటు వైసిపి పై ఎవరు విమర్శలు చేసినా వాటిని తిప్పి కొట్టడంలో ముందుండేది.ఆ విమర్శలు చేసిన పార్టీతో పాటు గతంలో వారు వ్యవహరించిన తీరును సైతం ఆధారాలతో సహా బయట పెట్టేది.ప్రజల్లో వారిని చులకన చేసేది. చివరికి న్యాయమూర్తులపై సైతం వైసీపీ సోషల్ మీడియా దాడి కొనసాగింది.అయితే ఇదంతా అధికారం అనే మత్తులో సాగింది. ఎప్పుడైతే వైసీపీ అధికారానికి దూరమైందో అప్పుడే ఆ పార్టీ సోషల్ మీడియా కాలం పాటు వచ్చింది.ఇటీవల కూటమి ప్రభుత్వం సోషల్ మీడియా విభాగం పై దాడి కొనసాగించింది. కేసులతోపాటు అరెస్టులు కొనసాగడంతో సోషల్ మీడియా వింగ్ భయాందోళనకు గురైంది.మునుపటిలా సాహసం,ధైర్యం కనబరచలేకపోతోంది.అసలే ప్రతిపక్షంలో ఉన్న వైసీపీకి మింగుడు పడని విషయం. అయితే ఈ విషయంలో తెలంగాణలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని వైసిపి అనుసరించాలని భావిస్తోంది.ఐదేళ్ల కాలంలో వైసీపీ సోషల్ మీడియా పటిష్టంగా కనిపించింది.4500 మంది సోషల్ మీడియా వారియర్లతో తిరుగులేని శక్తిగా ఉండేది. అయితే వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రచారం కల్పించడంతోపాటు ప్రత్యర్థులను వేటాడేది వైసిపి సోషల్ మీడియా. ఏపీలోవైసీపీ అధికారంలో ఉండగా..తెలంగాణలో బిఆర్ఎస్ పవర్ లో ఉండేది. కెసిఆర్, జగన్ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అయితే ఏపీ మాదిరిగా తెలంగాణలో సైతం బిఆర్ఎస్ సోషల్ మీడియా బలోపేతం చేసుకుంది. అయితే ముందుగా తెలంగాణలో కేసీఆర్ అధికారానికి దూరమయ్యారు. ఏపీలో జగన్ తరువాత అపజయం పాలయ్యారు.అక్కడ రోజురోజుకు బీఆర్ఎస్ పతనం అవుతోంది.ఇక్కడ ఏపీలో సైతం వైసీపీ కష్టాల్లో మునిగిపోతోంది.ధైర్యం పోగుచేసుకుని బిఆర్ఎస్ గట్టిగానే పోరాడుతోంది.అయితే అక్కడ కాంగ్రెస్ తో పాటు బిజెపి ప్రత్యర్థిగా ఉంది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా.. కేంద్రంలో బిజెపి పవర్ లో ఉంది. ఆ రెండు పార్టీలను అధిగమించాలంటే సోషల్ మీడియా వింగ్ అవసరం. అప్పుడే కేటీఆర్ భారీ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. సుమారు 100 డిజిటల్ మీడియా, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను ఆశ్రయించినట్లు ప్రచారం సాగింది. ప్రధానంగా అమెరికా, లండన్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి సోషల్ మీడియాను ఆపరేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేక ప్రచారంతో పాటు బి ఆర్ఎస్ కు మద్దతుగా సదరు సంస్థలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. ఈ విషయంలో బిఆర్ఎస్ ఎన్నారై విభాగాలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అవుతున్నాయి. అయితే విదేశాల్లో వైసీపీకి సైతం బలమైన విభాగాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు వాటి ద్వారా సోషల్ మీడియా ప్రచారానికి జగన్ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# పుష్పపై చెరో దారి...





**విశాఖపట్టణం, డిసెంబర్ 25 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలోపేతం కావడం అటుంచితే అసలు రోజురోజుకూ బలహీనమవుతుందా? అన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. నేతల మధ్య సయోధ్య లేదు. క్యాడర్ కలసి పనిచేయాలనుకున్నాబీజేపీలో గ్రూపులు బహిరంగంగానే చేస్తున్న వ్యాఖ్యలు పార్టీని మరింత హీన స్థితికి దిగజారుస్తున్నాయి. తొలినుంచి ఏపీలో బీజేపీ అంతే. ఒంటరిగా పోటీ చే?స్తే ఒక్కసీటు కూడా రాదు. హేమాహేమీలనుకున్న వారు కూడా గెలవరు. ఎందుకంటే 2019 ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని చెప్పాలి. కూటమితో వెళితే తప్ప ఆ పార్టీకి కనీస స్థానాలు కూడా రావు. అయితే కేంద్రంలో అధికారంలో ఉండటంతో బీజేపీ నేతలను రాష్ట్రంలో కలుపుకుని పోయేందుకు ప్రధాన పార్టీలు ముందుకు వస్తున్నాయి. .2019 ఎన్నికల్లో కనీసం రెండు శాతం ఓట్లు కూడా రాలేదంటే ఆ పార్టీ దయనీయమైన పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మోదీ ఇమేజ్ కూడా ఇక్కడ పనిచేయదని ఆ ఎన్నికల ఫలితాల్లో అర్థమవుతుంది. అయినా సరే మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కలసి పోటీ చేయడంతో అత్యధిక స్థానాలను గెలుచుకుంది. అయితే గెలిచిందన్న మాటే కానీ నేతల్లో సఖ్యత కొరవడింది. ఒకటి కాదు.. రెండు కాదు.. అనేక గ్రూపులు ఇక్కడ బయలుదేరాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంద్రీశ్వరి మాటకు విలువ లేకుండానేతలు వ్యవహరిస్తున్నారు. పార్టీ స్టాండ్ ఏంటో ఎవరికీ అర్థం కాదు. అధ్యక్షురాలు ఒకరకంగా, మరో నేత మరొక రకంగా మాట్లాడి ప్రజల్లోనూ, క్యాడర్ లోనూ తప్పుడు సంకేతాలను పంపుతున్నారు.. అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారం తీసుకుంటే రెండురాష్ట్రాల్లోని బీజేపీ నేతలు దానిని ఖండించారు. జరిగిన ఘటనలో అల్లు అర్జున్ తప్పేమీ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ బీజేపీ నేతల సంగతి పక్కన పెడితే ఏపీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరి కూడా అల్లు అర్జున్ వైపు నిలిచారు. సంధ్యా థియేటర్ ఘటన దురదృష్టకరమని అంటూనే అందులో అల్లు అర్జున్ తప్పేముందని ప్రశ్నించారు. అంతేకాదు ఈ కేసులో 11వ నిందితుడిగా ఉన్న అల్లు అర్జున్ ను ఎందుకు అరెస్ట్ చేయాలో చెప్పాలంటూ పురంద్రీశ్వరి డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కారణాలతోనే అల్లు అర్జున్ పై తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, దీనిని అందరూ వ్యతిరేకించాలని కూడా చిన్నమ్మ పిలుపు నిచ్చారు. కానీ అదే సమయంలో శాసనసభలో బీజేపీ శాసనసభ పక్ష నేత విష్ణుకుమార్ రాజు వాయిస్ మాత్రం భిన్నంగా వినిపించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తెలంగాణ ప్రభుత్వ చర్యను సమర్థిస్తున్నాని బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు అన్నారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పింది పూర్తిగా నిజమే అయితే అల్లుఅర్జున్ పై చర్యలు కరెక్టేనని విష్ణుకుమార్ రాజు అన్నారు. అంతేకాదు ఆయన రేవంత్ రెడ్డికి మెసేజ్ కూడా పెట్టారు. బాగా చేశారంటూ మెసేజ్ పెట్టానని విష్ణుకుమార్ రాజే చెప్పారు. మరోవైపు ఏపీలో బెనిఫిట్ షోలు కూడా రద్దు చేయాలని విష్ణుకుమార్ రాజు డిమాండ్ చేయడం ఇప్పుడు పార్టీని ఇరకాటంలో పడేసింది. సినిమా రంగంపై కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోకముందే విష్ణుకుమార్ రాజు తన అభిప్రాయాన్ని చెప్పడం పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టేశారంటున్నారు. మంత్రి పదవి రాలేదన్న కారణంతోనే ఆయన అసంతృప్తితో ఉండి ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు. మొత్తం మీద బీజేపీలో విష్ణుకుమార్ రాజు ఇబ్బందికరంగా మారారంటున్నారు.

## మహిళలకు ఫ్రీ బస్సు అడుగులు

**గుంటూరు, డిసెంబర్ 25, పెన్ పవర్:**మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు అయ్యింది. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చైర్మన్ గా,మహిళా మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనితలు సభ్యులుగా ఏర్పాటైన ఈ కమిటీ ఉచిత ప్రయాణం పై అధ్యయనం చేస్తోంది.ఇప్పటికే ప్రాథమిక అంచనాలను సైతం సిద్ధం చేసింది. ఇప్పటికే ఈ పథకం అమలు అవుతున్న కర్ణాటక,తెలంగాణలో ఉచిత ప్రయాణం పై అధ్యయనం చేసింది ఈ కమిటీ. ఒక నివేదిక తయారు చేసి వీరు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు.అయితే ప్రభుత్వం ఇప్పటికే ప్రాథమికంగా కొన్ని అంచనాలను రూపొందించినట్లు తెలుస్తోంది.ఈ పథకానికి సంబంధించి కీలక అంశాలు కూడా ఉన్నాయి. ప్రయాణించే వారితో పాటు అదనంగా బస్సులు, సిబ్బంది నియామకం సైతం పూర్తి చేయాల్సి ఉంటుంది.కర్ణాటకలో మహిళలకు ఉచిత ప్రయాణం పై కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.దీంతో అక్కడి మహిళలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు.తెలంగాణలో సైతం కాంగ్రెస్ పార్టీ ఇదే హామీ ఇచ్చింది.అధికారంలోకి రాగలిగింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఇప్పుడు మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలవుతోంది. అయితే ఈ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆ ప్రభుత్వాల రవాణా వ్యవస్థ పై భారం పడింది. ఏపీలో కూడా పెను భారం తప్పదని తెలుస్తోంది.ఈ పథకం అమలు చేస్తే రోజుకు సగటున పది లక్షల మంది మహిళా ప్రయాణికులు బస్సుల్లో రాకపోకలు సాగిస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది.ఈ పథకం అమలు చేయడానికి అదనంగా మరో రెండు వేల బస్సులు అవసరం అవుతాయని..11వేలమంది సిబ్బందిని నియమించాల్సి ఉంటుందని అంచనాకు వచ్చారు.వాస్తవానికి రోజుకు సగటున ఆర్టీసీ బస్సుల్లో 27 లక్షల మంది ప్రయాణిస్తుంటారని అంచనాలు ఉన్నాయి. అందులో పది లక్షల మంది వరకు మహిళలే ఉంటారని మంత్రుల సబ్ కమిటీ గుర్తించినట్లు సమాచారం.రాష్ట్రంలో ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సి 68 నుంచి 69 శాతం వరకు ఉంది. ఈ పథకం అమలు చేస్తే 95 శాతానికి పెరుగుతుంది.అదే జరిగితే అదనంగా బస్సులు వేయాల్సి ఉంటుంది.ప్రస్తుతం సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్,ఎక్స్ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, పల్లె వెలుగు వంటి ఐదు రకాల సర్వీసులు నడుస్తున్నాయి.మహిళా ప్రయాణికుల పెరుగుతున్న దృష్ట్యా.. ఈ ఐదు రకాల సర్వీసులకు సంబంధించి రెండు వేల బస్సులు అవసరం.ఈ బస్సులకు సంబంధించి ఐదువేల మంది డ్రైవర్లు, 5000 మంది కండక్టర్లు, 1500 మంది మెకానిక్లను నియమించాల్సి ఉంటుంది.అంటే 11,500 మందిసిబ్బంది అవసరం అన్నమాట.మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తే ఆర్టీసీకి నెలకు 200 కోట్ల రూపాయలు ఆదాయం పడిపోయే అవకాశాలు కూడా ఉన్నాయి.ఇటువంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకుఉచిత ప్రయాణం విషయంలో ఎటువంటి మార్గదర్శకాలు విడుదల చేస్తుందో చూడాలి.

## స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ ఉద్దం సింగ్ జయంతి నేడు




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

బహూశా సర్దార్ ఉద్దం సింగ్ గురించి చాలా అందికి తెలిసి ఉండదు. ఉద్దం సింగ్ ను షహీద్-ఎ-అజం అంటారు అంటే వీరులలో అగ్రుజుడు అని అర్థం. ఉద్దమ్ సింగ్ పంజాబ్ లోని సంగ్రూర్ జిల్లా లోని సునం తెహసీల్ కు చెందిన కలన్ గ్రామంలో డిసెంబరు 26, 1899లో జన్మించారు.1919లొ తన కళ్లముందే పంజాబ్ లేఫ్టనేంట్ గవర్నర్ మైఖేల్ ఫ్రాన్సిస్ ఓ డయ్యర్ ను జలియన్ వాలాబాగ్ లొ 1200 మందిని పిట్టలను కాల్చినట్టు కాల్చడం చూసి చలించిపొయారు. ఇంత మంది రక్తం కళ్లచూసిన డయ్యర్ ను చంపకపొతే నేను భారతీయుడనే కాదు అని అక్కడి శవాలపై శపధం చేశారు. ముందుగా ఉద్దం సింగ్, భగత్ సింగ్ పని చేస్తున్న గద్దర్ పార్టీ లొ చేరారు. అక్కడే షూటింగ్ చేయడం, గూఢచర్యం చేయడం నేర్చుకున్నారు. 1935 లొ బ్రీటీష్ వారు కన్నుగప్పి కాశ్మీరు చేరుకుని అక్కడి నుండి జర్మనీ వెళ్ళారు. అక్కడి నుండి కూలివాడిగా లండన్ చేరుకుని జనరల్ డయ్యర్ పై గూఢచర్యం చేయడం మొదలు పెట్టారు. లండన్ లొ అనేక రొజులు తిండిలేక నీళ్ళు తాగి బతికేవాడు.

1940 లొ జనరల్ డయ్యర్ ఈస్టు ఇండియా కపెనీ సమావేశం కు వెళ్తున్నాడన్ని తెలుసుకుని ముందుగా అక్కడికి చేరుకున్నారు. కాసేపటికి డయ్యర్ రావడంతొ మెరుపువేగంతొ అతనిముందు ప్రత్యక్షమై నా భారతీయుల ప్రాణాలకు నీకు ఇదే శిక్షరా కుక్క అంటూ కుక్కను కాల్చినట్టు కాల్చి చంపాడు. తరువాత 17 రొజులకు 1940 జూలై 31 (వయసు 40)పెంటన్విల్ల్ కారాగారములో

ఉద్దం సింగు ని బ్రీటిష్ ప్రభుత్వం ఉరితీసింది. తిండి లేకపొయినా పగతొ బ్రతికేయవచ్చు అని మన సినిమాలలొ ఉపయొగించే డైలాగు ఈయన చెప్పినవే.

## 85 వేల కోట్లతో నిర్మించే 25 వేల మందికి ఉపాధి

**కాకినాడ, డిసెంబర్ 25, పెన్ పవర్:** ప్రధాని మోదీ ఏపీ రానున్నారు.జనవరి 8న ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారు అయ్యింది. అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టిపిసి, ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లి లో మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. వాస్తవానికి నవంబరులోనే ప్రధాని వీటికి శంకుస్థాపన చేస్తారని అంతా భావించారు. అందుకు షెడ్యూల్ కూడా ఖరారు చేశారు. ఇంతలో తుఫాన్ రావడంతో వాయిదా పడింది ఆ కార్యక్రమం. నవంబర్ 29న ప్రధాని మోదీ పర్యటనను ఫిక్స్ చేశారు. విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో లక్ష మందితో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేశారు. కానీ తుఫాన్ కారణంగా వాయిదా వేశారు. ఇప్పుడు తాజాగా జనవరి 8న ప్రధాని మోదీ అనకాపల్లి జిల్లా పర్యటన ఖాయమైంది.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారిక కార్యక్రమాల్లో ప్రధాని మోడీ పాల్గొనడం ఇదే తొలిసారి. దేశానికి మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు మోది. ఏపీలో కూటమి ప్రభుత్వం రావడంతో సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి మోడీ హాజరయ్యారు. అయితే ఇప్పుడు తొలిసారిగా అధికారికంగా ఏపీలో పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగిన విధంగా భారీగా సన్నాహాలు చేస్తోంది. ప్రధాని పర్యటన ఏర్పాట్లను మంత్రి లోకేష్ తో పాటు అనకాపల్లి బిజెపి ఎంపీ సీఎం రమేష్ పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో ప్రధానితో పాటు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొనున్నారు.అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఎన్టిపిసి నిర్మించే గ్రీన్ హైడ్రోజన్ హబ్ తో పాటు మరికొన్ని ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. సుమారు 85 వేల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ద్వారా 25 వేల మందికి ఉపాధి లభించనుంది. విశాఖపట్నం ప్రతిష్ట కూడా మరింత పెరగనుంది. విశాఖను గ్రోత్ హబ్ గా ప్రకటించిన కేంద్రం.. దానికి సంబంధించి కార్యాచరణ చేపట్టింది. మరోవైపు ఏపీ ప్రజలకు పదేళ్లుగా ఊరిస్తూ వస్తున్న రైల్వే జోన్ కు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఉమ్మడి ఏపీ విభజన చట్టంలో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించబడింది. అయితే పదేళ్లు దాటుతున్న ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడం, ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామ్యం కావడంతో కదలిక వచ్చింది. కాగా తాజాగా ఖరారైన ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించి.. పూర్తి షెడ్యూల్ వెల్లడించారు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్.

## ఈసీపై కాంగ్రెస్ కేసు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25, పెన్ పవర్:**కేంద్ర ఎన్నికల సంఘానికి , కాంగ్రెస్కు మధ్య వివాదం మరింత ముదిరింది. ఇప్పటికే.. ఎన్నికల నిర్వహణపై పలు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది.. ఎన్నికల నిర్వహణ నియమాలను సవరిస్తూ ఎన్నికల సంఘం ఇటీవల జారీ చేసిన ఆదేశాలను కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఎన్నికల ప్రక్రియపై నిజాయితీ వేగంగా తుడిచిపెట్టుకుపోతోందని, దాన్ని పునరుద్ధరించడంలో సుప్రీంకోర్టు తోడ్పాటు అందించగలదని పిటిషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ తెలిపారు.ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్, వెబ్కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలను కేంద్ర న్యాయశాఖ సవరించింది.ఎన్నికల సంఘం నిర్ణయాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా, ప్రజలతో సంప్రదింపులు లేకుండా ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో మార్పులు చేయడం దారుణమంటూ కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.. ప్రతి నియోజకవర్గంలో 10 వేల బోగస్ ఓట్లను చేర్పించారన్న ఆరోపణల్లో నిజం లేదని కూడా ఎన్నికల సంఘం వెల్లడించింది.

## ఒడిశా గవర్నర్ గా హరిబాబు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25, పెన్ పవర్:**పలు రాష్ట్రాల గవర్నర్లలో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసింది. బీహార్, ఒడిశా, మిజోరాం, కేరళ, మణిపూర్ రాష్ట్రాల గవర్నర్లు మారారు. ఒడిశా గవర్నర్ పదవికి రఘుబర్ దాస్ చేసిన రాజీనామాను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. దీంతో పాటు 5 రాష్ట్రాల్లో కొత్త గవర్నర్లను కూడా రాష్ట్రపతి నియమించారు. రాష్ట్రపతి అజయ్ కుమార్ భల్లాను మణిపూర్ గవర్నర్గా నియమించారు. దీంతో పాటు బీహార్ గవర్నర్గా కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ నియమితులయ్యారు. మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు ఒడిశా రాష్ట్ర గవర్నర్గా బదిలీ చేసింది. అలాగే ఒడిశా గవర్నర్గా ఉన్న రఘుబర్ దాస్ రాజీనామాను ఆమోదం తెలిపింది. మిజోరాం గవర్నర్గా జనరల్ వీకే సింగ్ నియామకం కాగా, బీహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ను కేరళకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది మోడీ సర్కార్. కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్కు బిహార్ గవర్నర్గా బాధ్యతలు అప్పగించింది. ఇక మణిపూర్ గవర్నర్గా హోంశాఖ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ కుమార్ భల్లా నియామకం అయ్యారు. ఈ నియామకాలు వారు తమ సంబంధిత కార్యాలయాలకు బాధ్యతలు స్వీకరించే తేదీల నుండి అమలులోకి రానున్నాయి.

## సెంట్ పర్సెంట్ టార్గెట్

**విజయవాడ, డిసెంబర్ 25, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నాయి. ఈ క్రమంలో విద్యార్థుల్లో పదో తరగతి పరీక్షల భయం మొదలైంది. ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు చదువుకుంటే సులభంగా పరీక్షలు రాయవచ్చు. అయితే గత మూడేళ్లలో పదో తరగతి ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవని కూటమి ప్రభుత్వం అంటోంది. దీంతో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించేలా వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తోంది. డిసెంబరు 2 నుంచి ఇది అమలవుతోంది.ఇందులో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని సుమారు 2 వేల మంది విద్యార్థులు ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఫలితాలు మెరుగ్గా సాధించేందుకు ఇక్కడి స్కూళ్లలోని ప్రతి ఉపాధ్యాయుడు 5 నుంచి 8 మంది విద్యార్థులను దత్తత తీసుకుంటున్నారు. వారికి సబ్జెక్టుల వారీగా మెలకువలు నేర్పించడం, అత్యధిక మార్కులు సాధించేందుకు ప్రేరణ కలిగిస్తున్నారు. గతంలో ఒక్కో పీరియడ్ 45 నిమిషాలు ఉండగా.. ప్రస్తుతం ఈ ప్రణాళికలో 90 నిమిషాల వరకు పెంచారు. ప్రతి సబ్జెక్టుపై పాఠ్యాంశాల వారీగా తర్ఫీదు ఇవ్వాలనే లక్ష్యంతో సమయాన్ని పెంచారు.విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ.. ప్రిపరేషన్ సాగేలా కృషి చేస్తారు. ఉదయం 8 నుంచి 9 వరకు, సాయంత్రం 4 నుంచి 5 వరకు కూడా అదనపు పీరియడ్లు నిర్వహిస్తున్నారు. రోజుకో సబ్జెక్టులో విద్యార్థులకు పరీక్షలు జరిపి, మార్కులను సమీక్షిస్తున్నారు. ఇలా ప్రతి విద్యార్థి అత్యధిక మార్కులు సాధించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని ప్రత్తిపాడు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

# బాక్సింగ్ డే టెస్ట్ కు రెడీ.. ఓపెనర్ గా రోహిత్.!



**హైదరాబాద్ పెన్ పవర్:** బోర్డర్–గవాస్కర్ సిరీస్ నాల్గో టెస్టుకు రంగం సిద్ధమైంది. మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26న జరిగే బాక్సింగ్ డే టెస్టులో గెలుపే లక్ష్యంగా భారత్, ఆసిస్ బరిలోకి దిగనున్నాయి. ఐదు టెస్టుల సిరీస్ లో ఇప్పటికే చెరో మ్యాచ్ గెలిచి.. సమంగా నిలిచాయి. బాక్సింగ్ డే టెస్టులో విజయం సాధించి సిరీస్ లో ముందుకెళ్లాలని రెండు జట్లు భావిస్తున్నాయి. దీంతో నాల్గో టెస్టుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

బాక్సింగ్ డే టెస్టులో కెప్టెన్ రోహిత్ శర్మ ఓపెనర్ గా ఆడే చాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. రాహుల్ మూడో వికెట్ గా బరిలోకే దిగే అవకాశం ఉంది. అడిలైడ్, బ్రిస్బేన్ టెస్టులలో రోహిత్ మిడిలార్డర్ స్థానంలో ఆడిన రోహిత్ అంతగా ప్రభావం చూపలేకపోయాడు. అందుకోసం రోహిత్ ఓపెనర్ గా వస్తేనే టీమ్ కు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

**టీమ్ లో మార్పులు**

రోహిత్ ఓపెనర్ గా ఆడితే రాహుల్ థర్డ్ ప్లేస్ లో ఆడనున్నాడు. ఈ మ్యాచ్ లో శుబ్ మన్ గిల్ ను పక్కన పెట్టనున్నారు. యావరేజ్ 20 రన్స్ తో మొత్తం సిరీస్ లో కేవలం 60 రన్స్ మాత్రమే చేసిన గిల్ ఇంకా కుదురుకోలేకపోతున్నాడు. ఇక రవీంద్ర జడేజా 6వ స్థానంలో ఆడనున్నాడు. ఇక ఆసీస్ టెస్టు సిరీస్ లో అద్భుతమైన పర్ఫామెన్స్ తో విశ్లేషకులను ఆకట్టుకున్న హైదరాబాదీ నితీష్ కుమార్ రెడ్డి టీమ్ లెవెన్ లో స్థానం పటిష్ఠం చేసుకున్నాడు. ఈ మ్యాచ్ కు కూడా నితీష్ ఆడనున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 179 రన్స్ చేసి, కీలక వికెట్లు తీసిన నితీష్ కీలక ఆల్ రౌండర్ గా జట్టుకు అవసరం అని నిరూపించుకున్నాడు. మెల్ బోర్న్ పిచ్ బ్యాటింగ్ కు అనుకూలంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో ముగ్గురు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో భారత్ బరిలోకి దిగే అవకాశం ఉంది. సుందర్ ఆడితే.. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిని పక్కనపెట్టే అవకాశం ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా జట్టు మూడు మార్పులతో బరిలోకి దిగనుంది.

# బాక్సింగ్ డే టెస్టులో కేఎల్ రాహుల్ ముందు అరుదైన హ్యాట్రిక్ రికార్డు!

గురువారం నుంచి మెల్‌బోర్న్ వేదికగా ఆసీస్, భారత్ బాక్సింగ్ డే టెస్టు

కేఎల్ రాహుల్ ముందు బాక్సింగ్ డే టెస్టుల్లో హ్యాట్రిక్ సెంచరీలు చేసే అవకాశం

తద్వారా అతనికి సచిన్, రహానే, కోహ్లీలను అధిగమించే ఛాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** గురువారం నుంచి మెల్‌బోర్న్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య బాక్సింగ్ డే టెస్టు ప్రారంభం కానుంది. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఐదు మ్యాచుల సిరీస్‌లో ఇప్పటికే మూడు మ్యాచులు ముగిశాయి. ఇరు జట్లు చెరో విజయం సాధించగా, మరో టెస్టు డ్రాగా ముగిసింది. దీంతో ప్రస్తుతం ఇరు జట్లు 1–1తో సమంగా ఉన్నాయి. ఇక నాలుగో టెస్టు మ్యాచ్ రేపటి నుంచి మెల్‌బోర్న్ గ్రౌండ్‌లో జరగనుంది. అయితే, ఈ బాక్సింగ్ డే టెస్టులో భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను ఓ అరుదైన రికార్డు ఊరిస్తోంది. అదే.. బాక్సింగ్ డే టెస్టుల్లో హ్యాట్రిక్ సెంచరీలు. ఇప్పటికే 2021, 2023లో దక్షిణాఫ్రికాపై తాను ఆడిన రెండు బాక్సింగ్ డే టెస్టు మ్యాచుల్లో వరుసగా శతకాలు బాదాడు. ఇప్పుడు రేపటి నుంచి ఆస్ట్రేలియాతో జరిగే టెస్టులో కూడా సెంచరీ సాధిస్తే.. బాక్సింగ్ డే టెస్టుల్లో హ్యాట్రిక్ శతకాలు కొట్టిన ప్లేయర్‌గా రికార్డుకెక్కుతాడు. అలాగే సచిన్ టెండూల్కర్, అజింక్య రహానే, విరాట్ కోహ్లీలను అధిగమిస్తాడు. వీరు కూడా బాక్సింగ్ డే టెస్టుల్లో రెండు చొప్పున సెంచరీలు నమోదు చేశారు.

# ఆ విమాన జర్నీ తర్వాత అంతా మారిపోయింది.. ఆ క్షణం నుంచి మా ప్రేమాయణం మొదలైంది

పెళ్లి బంధంతో ఒక్కటైన పీవీ సింధు, వెంకట దత్తసాయి

ఈ నెల 22న మూడుమూళ్ల బంధంలోకి అడుగుపెట్టిన జంట

భర్త సాయితో తన ప్రేమ ప్రయాణం గురించి తాజాగా బయపెట్టిన సింధు

తాము కలిసి చేసిన ఓ విమాన జర్నీ తమను మరింత దగ్గర చేసిందని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు, పోసిడెక్స్ టెక్నాలజీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దత్తసాయి వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఈ నెల 22న రాత్రి 11.20 గంటలకు ఈ జంట పెళ్లి బంధంతో ఒక్కటైంది. ఈ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌సాగర్ సరస్సులో ఉన్న రఫల్స్ హోటల్ ఈ వివాహ వేడుకకు వేదికగా నిలిచింది. ఇక మంగళవారం రాత్రి వీరి వివాహ రిసెప్షన్ హైదరాబాద్‌లో గ్రాండ్‌గా జరిగిన విషయం తెలిసిందే. ఈ రిసెప్షన్‌కు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. అయితే, తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెంకట దత్తసాయితో తన లవ్ జర్నీ గురించి సింధు పంచుకుంది. సాయి తన ఫ్యామిలీ ఫ్రెండ్ అయినప్పటికీ రెండేళ్ల క్రితం ఆయనతో కలిసి చేసిన ఓ విమాన జర్నీతోనే తమ ప్రేమ ప్రయాణం మొదలైందని ఆమె తెలిపింది. "2022 అక్టోబరులో మేమిద్దరం కలిసి ఓ విమానంలో జర్నీ చేశాం. ఆ తర్వాత అంతా మారిపోయింది. ఆ ప్రయాణం మమ్మల్ని బాగా దగ్గర చేసింది. అదంతా 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్'లా అనిపించింది. ఆ క్షణం నుంచి మా ప్రేమ ప్రయాణం మొదలైంది" అని సింధు చెప్పుకొచ్చింది. అలాగే ఇదే ఇంటర్వ్యూలో తన నిశ్చితార్థం గురించి తెలిపింది. చాలా తక్కువ మంది సమక్షంలోనే తమ నిశ్చితార్థం జరిగినట్లు పేర్కొంది. తమ జీవితంలో ముఖ్యమైన ఈ ఘట్టాన్ని తాము అత్యంత సన్నిహితుల మధ్య జరుపుకోవాలని భావించామని, అందుకే గ్రాండ్‌గా చేయలేదని తెలిపింది. అది చాలా భావోద్వేగభరిత క్షణమని, ఎప్పటికీ గుర్తుండిపోయే జ్ఞాపకమని అని 'వోగ్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెబుతూ పీవీ సింధు మురిసిపోయింది.

## కరిష్మా తన్నా చిక్ మరియు స్టైలిష్ లుక్స్



# ఆరెంజ్ బికినీలో మతులు చెడగొడుతోంది



తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటించింది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. తెలుగులో జాదుగాడు, స్పీడున్నోడు లాంటి చిత్రాల్లో నటనకు పేరు తెచ్చుకుంది. %–%ఈడోరకం ఆడోరకం%–%తో మంచు కాంపౌండ్ కి పరిచయమైంది. అలాగే బాలీవుడ్ లో పలుచిత్రాల్లో నటించింది. ఇంద్రజిత్ అనే తమిళ చిత్రంలోనూ నాయికగా నటించింది. కానీ సౌత్ లో ఆశించిన మైలేజ్ రాలేదు. కొంతకాలం టీవీ సీరియళ్లతోను బిజీ అయింది. హిందీలో హరహర మహదేవ్ సీరియల్ తో సోనారిక నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ లో వెండితెరపైనా నటిస్తోంది.

నటిగా కెరీర్ మాట అటుంచితే ఇంతకుముందే ఈ బ్యూటీ తన ప్రియుడు వికాష్ పరాషార్ తో నిశ్చితార్థం చేసుకుంది. ఎనిమిదేళ్ల పాటు డేటింగ్ తర్వాత ఈ జంటకు నిశ్చితార్థం అయింది. మరోవైపు సోనారిక సోషల్ మీడియాల్లోను స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా బికినీ బీచ్ యాత్రలో ఉన్న సోనారిక అందమైన ఫోటోలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. వీటిలో ఆరెంజ్ బికినీలో వీడియో షూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. తన భర్తతో కలిసి అందమైన వెకేషన్ ని ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు వైరల్ అయ్యాయి.

అయితే ఈ ఫోటోగ్రాఫ్ తో పాటు క్యాప్షన్ కూడా ఆకట్టుకుంటోంది. వికాస్‌కి సోనారికతో పెళ్లయిన ఫీలింగ్ ఉంటే? అని ప్రశ్నించగా... %––% నాకు పెళ్ళైనట్లు అనిపిస్తుంది%––% అని అన్నాడు. పెళ్లి జీవితాన్ని ఫీలవుతున్నావా? అని ప్రశ్నించగా, %–%కొంచెం%–% అని అన్నాడు అతడు. మొత్తానికి పెళ్లితో పని లేకుండా లివిన్ రిలేషన్ షిప్ లో లవ్ లైఫ్ ని కొనసాగించేయడం ఆనందంగా ఉందని ఈ జంట ధృవీకరిస్తోంది. సోనారిక స్లైస్–ఆఫ్–లైఫ్ %యా% సిరీస్ %–%నో కిడ్డింగ్%–%లో నటించిన సోనారిక ... కరణ్ (రజ్దాన్) సర్ చిత్రం హిందుత్వ లోను నటించింది.

## షామా సికిందర్ యొక్క అధునాతన పోజులు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com